# HANNA KRUPA ®

**Christian Devotional Monthly Magazine**

సంపుటి : 9 సంచిక : 4

ప్రభువగు యెహోవాయే నాకు బలము

## విషయసూచిక


| | | |
|---|---|---|
| నా కుటుంబము... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- ఏమోనండి | బిషప్ గొంది థియోడర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రసంగి 12 :3-6 | శ్రీమతి ఎ.నిర్మలా మ్యాథ్యూస్, ఒంగోలు | 5 |
| ప్రజాపతిబలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| శాశ్వత రక్షణ | రెవ.డా॥కె.జోసఫ్, ఒంగోలు | 8 |
| అమృతధార | డా॥ కె. డేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| సాక్ష్యము | అవనిగడ్డ శంకరరావు, విజయవాడ | 12 |
| సెప్టెంబరు నెల ప్రశ్న | శ్రీమతి సంపూర్ణ రాజు, యన్.ఆర్.పేట | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| సాక్ష్యము | సహో ॥ పాల్ గోవిందరెడ్డి , రాయచోటి | 18 |
| మన శాపములను... | శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్ | 21 |
| సాక్ష్యము | తులాబందు సుధాకర్, చీరాల | 23 |
| యేసు కథ | కొడవటికంటి | 27 |
| రక్తాశ్రువు[illegible] | | 28 |
| న్యూస్ | | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ.150/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**

B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, HKMC, Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

D.A.O.,G.H.M.C., Hyderabad

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Rajareddy Hospital Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# నా కుటుంబము

యేసుప్రభువు గెరాసేనుల దేశములో 'సేన' అనే దయ్యములు పట్టిన వ్యక్తిని స్వస్థపరచి, ఆయన దోనెయెక్కి నప్పుడు దయ్యములు పట్టినవాడు ఆయనయొద్ద తననుండ నిమ్మని ఆయనను బతిమాలుకొనెను గాని ఆయన వానికి సెలవియ్యక – నీవు నీ యింటివారి యొద్దకు వెళ్ళి ప్రభువు నీయందు కనికరపడి నీకు చేసిన కార్యములన్నిటిని వారికి తెలియజెప్పుమనెను.

యింటియజమాని యొక్క సాక్ష్యము తనయింటి లో ఎంతబలమైనదైయుంటుందో ఆకుటుంబము అంతగా దేవునిలో నడుస్తుంది. సేన దయ్యములు పట్టినవ్యక్తి యేసుతనకు చేసిన కార్యములు బహిరంగంగా ప్రజలకు తెలియజేయటం అవసరమే కాని ముందుగా తన కుటుంబమును యేసునందలి విశ్వాసములో నడిపించటము అవసరమైయున్నది.

వ్యక్తికంటె ఆ వ్యక్తియొక్క కుటుంబమును దేవుడు చూస్తున్నాడు అని మనకు అర్థము అవుతుంది. ఒకవ్యక్తి యొక్క శరీరస్థితి అతని యొక్క ఆత్మీయస్థితిని బట్టి యుంటుంది. అతని ఆత్మీయస్థితికి పునాది అతని కుటుంబము అయియున్నది.

పిచ్చిపట్టినవారు, ఆత్మహత్యలకు పాల్పడినవారికి ఆస్థితికి కారణం వారికుటుంబ పరిస్థితియైయుంటుంది. కనుక ప్రభువు సేన అనే దయ్యమునుండి విముక్తుడైన వానిని తన యుంటికి వెళ్ళి యేసునిగూర్చి సాక్ష్యమివ్వమని చెప్పాడు.

ఏ కుటుంబములోనయితే యేసును గూర్చిన మాటలు వినబడుతుంటవో అక్కడ కుటుంబశాంతి యుంటుంది. నేను చెప్పేది యేసును గూర్చిన మాటలు అంటే టీ.వి ప్రసంగాలు కాదు అవికూడా అవసరమే– కాని కుటుంబసభ్యులలో యేసును గూర్చిన చర్చ ఎంతో అవసరమైయున్నది.

సురోఫేనికయ వంశమందు పుట్టిన గ్రీసుదేశస్థు రాలైన స్త్రీ తూరు సీదోనుప్రాంతములో నివశిస్తున్నది. ఆమె యేసుప్రభువు ఆ ప్రాంతమునకు వచ్చిన సంగతివిని తనకుమార్తెకు పట్టిన దయ్యమును వెళ్ళగొట్టమని ప్రాదేయపడింది. ఆమెకు ఒకకుమార్తె మాత్రమే ఉన్నదో లేక తన కుమార్తెలలో ఒకరికి మాత్రమే దయ్యము పట్టి ఉన్నదో మనకు చెప్పబడలేదు. గెరాసేనుల వానిలో ఓ సేనదయ్యములు నివశించినవి. అందువలన అతను సమాదులలోనేగాని యింటిలో ఉండువాడుకాడు. ఇంటిలో ఉండకుండా ఎల్లప్పుడు బయటతిరిగే పిల్లలు మన యిండ్లలో ఎందరున్నారు. భర్తలు,భార్యలు వీలయినప్పుడల్లా ఇంటిలో ఉండకుండా (సమాధులు) లోకసంబంధమైన ప్రదేశములలో సమయము గడపటానికి ఇష్టపడుతున్నారు. నిజముగా దయ్యము పట్టినవారు వారికొరకు యేసయ్య దగ్గరకే వెళ్ళాలి.

మానవులకు సంభవించే అన్ని రుగ్మతలు దయ్యములపనే(సాతాను పని). ఇంట్లో నిత్యం పిల్లల మద్య జరిగే వాదోపవాదములు దయ్యముల పనే. దయ్యము పట్టిన వారు నానాభీభత్సము చేస్తుంటారు అని మనం తలంచుతాము. కుటుంబములో జరిగే ప్రతి అశాంతి దయ్యముపనే. చక్కగా శింగారించుకొనిన సాఫ్ట్‌వేర్ – ఇంజనీరింగ్ చదివిన యౌవన స్త్రీ పురుషులలో కూడా దయ్యము సాఫ్ట్‌గానే పనిచేస్తుంది.

ఇక్కడ చూడండి– యేసునొద్దకు వెళ్ళి వినయ విధేయతలతో– నిజమే ప్రభువా! కుక్కపిల్లలు కూడా బల్లక్రింద ఉండి పిల్లలు పడవేయురొట్టెముక్కలు తినును గదా అని అన్నప్పుడు –ప్రభువు – ఈమాట చెప్పినందున వెళ్ళుము దయ్యము నీ కుమార్తెను వదలిపోయినదని అన్నాడు. ఆమె ఇంటికి వచ్చి తన కుమార్తె మంచము మీద పండుకొనియుండుటయు, దయ్యము వదలిపోయి యుండుటయు చూచినది. దయ్యము అంటే అది పట్టిన వాని ప్రవర్తన ద్వారానే మనకు కనబడుతుంది.

కనుక ప్రతికుటుంబములోను దయ్యము(లు) పట్టినవారున్నారు. వారి విషయం యేసు వద్ద వినయముతో మనవిచేసి మన కుటుంబసభ్యులను మనమే రక్షించుకోవచ్చును..

(సశేషం)

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 2

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

## ఏమోనండి నాకు తెలియదు !

ఆనాటి కాలము అనగా 1941వ సం॥ ప్రాంతమున ఎస్.పి.జి ట్రెయినింగ్ స్కూలు జరిగేటప్పుడు హెడ్మాస్టరుగారి ఆఫీసు ప్రక్కనే మోడల్ స్కూలు 3వ తరగతి గది యుండెను. పిల్లలు అల్లరి చేయకుండా చూడడము ప్రాముఖ్యము. నేను ఆ తరగతికి ఉపాధ్యాయుడను. ఒకసారి స్కూలు ప్యూను ఒక చిన్న చీటీ తెచ్చి నాకు ఇచ్చారు. అందులో నన్ను ఆఫీసుకు రమ్మని కబురు ఉండెను. ఎందుకో నాకు తెలియదు. నేను వెళ్ళగానే 'అయ్యా కూర్చోండి' అని చెప్పి హెడ్మాస్టరుగారు నన్నొక ప్రశ్న అడిగిరి. అయ్యా మన చర్చి కమిటీ వారు నిన్ను గురువుతర్ఫీయతు పాఠశాలకు పంపవలయునని ఉన్నారు గాని ఆ సేవకు నీకు పిలుపు ఉన్నదో, లేదో నన్ను అడుగుతున్నారు. ఈ సేవకు దేవుని పిలుపు నీకు ఉన్నదా? అని అడిగిరి. నాకేమియు తోచలేదు. మాములుగా అందరివలె క్రమంగా ఆరాధనలకు వెళ్ళుచూ ఉదయ సాయంత్రములయందు బైబిలు చదువుకొనేవాడనే గాని దేవుని పిలుపు విషయము నాకు వాస్తవంగా తెలియనే తెలియదు. అందువల్ల "ఏమోనండి నాకు తెలియదు. మీ ప్రశ్నకు సమాధానమియ్యలేనని చెప్పగా వారు" సరి మీరు వెళ్ళవచ్చు" నన్నారు. తర్వాత కమిటీవారితో నాకు ప్రభువు సేవకు పిలుపు వున్నదని నేను చెప్పలేకపోతినని వారు కమిటీకి తెలిపిరి. అందువల్ల ఆ సంవత్సరము గురువుల పాఠశాలకు నన్ను పంపలేదు. ఆ విషయము నేను ఏమీ అనుకోలేదు.

అట్లే మూడు సంవత్సరములు గడిచిపోయినవి. ముగ్గురు పిల్లలు. ట్రైనింగ్ స్కూలులో పనిచేయుచు హాస్టలుకు వార్డనుగా యుంటిని. పాఠశాల ముగిసిన తర్వాత సాయంకాలము నందు ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాట్‌మింటన్ ఆటలయందు ఇతరుల కంటే కొంచెము ఆసక్తిగా ఆడేవాడను. పోటీ పందెములలో నేను తప్పక యుండవలసినదే! ఇట్లు సంతోషముగా కాలము గడుపుచుంటిని.

ఇట్లుండగా 1944 సం॥ జనవరి మాసమందు ఇంతకు ముందు మూడేండ్ల క్రితము అడిగిన ప్రశ్న తిరిగి అడుగమని కమిటీవారు చెప్పినారు. కాబట్టి దేవుని సేవకు మీకు దేవుని పిలుపు ఉన్నదా అని అడిగిరి. అయ్యా! దయచేసి ఈ ప్రశ్నకు జవాబు ఇచ్చేటందుకు నాకు కొంత గడువు ఇవ్వండి అని అంటిని. ఎంత కాలమని అడిగిరి. కొంచెము సేపు ఆలోచించి అయ్యా! రెండు వారముల పాటు గడువు ఇవ్వండి అని అడుగగా సరేనన్నారు. గడువు అడిగినానే గాని, దేవుని చిత్తము ఎట్లు తెలిసికొనవలసిన విషయము ఆలోచనగా యుంది. నాకు తెలియదని చెప్పియుంటే, ఆ విషయము అంతటితో ముగిసియుండేది గాని, రెండవసారి ఆ పిలుపు ఎందుకురావాలి అని అనుకొని గడువు అడిగినాను. నా స్నేహితులందరూ ఒక్కరు తప్పకుండా అందరు గురువుపని సులువుకాదు. పల్లెటూర్లు తిరగాలి, పిల్లలకు చదువు అబ్బదు. ఇక్కడ నీకు అన్ని అనుకూలముగా యుండవు. టీచరు పని కూడా దేవుని పని అని చెప్పేవారు. నేను మాత్రము దేవుని చిత్తము తెలిసికొనాలని యుంటిని. ఇంతలో దినాలు క్రమంగా జరిగిపోతూనే యున్నవి. నేనున్న ఇంటి ప్రక్కనే హాస్టలు ప్రార్ధనాగది యుండింది. సాయంకాలము ఆటలు మానివేసినాను. తీరిక సమయ మందు ఆ చిన్న ప్రార్ధనాగదిలో కూర్చుండి బైబిలు చదువుచూ మోకరించి ప్రార్ధన చేస్తుండేవాడను. ఏదైనా ఒక స్వరము వినబడుతుందా లేక ఏదయినా వెలుతురు అగపడుతుందా అని కనిపెట్టియుంటిని. వెలుతురు లేదు స్వరము లేదు. ఏమి చేయాలి? ఏమియూ తోచలేదు. 13దినాలు గడచి పోయినవి. ఇక ఒక దినమే యుంది. యధాప్రకారము ప్రార్ధనా మందిరములో కూర్చుండి నిమ్మళంగా కన్నులు మూసుకొని ఆలోచించు కొనుచుండగా అకస్మాత్తుగా ఒక తలంపు నాకు కలిగినది. ఎవరో ఒకరునన్ను ఈ విధంగా అడిగినట్లుండినది. అయ్యా నీవు నీకుటుంబము భార్యాపిల్లల చదువుసందెలను గురించి ఆలోచించుకొంటూ పల్లెటూళ్లకు పోతే పిల్లలకువిద్యలేదు,

(...మిగతా 11వ పేజీలో)

# ప్రసంగి 12 : 3-6 వచనములు శాస్త్రీయరీతిలో

**శ్రీమతి ఆలూరి నిర్మలాదేవి, ఒంగోలు**

ప్రియదేవుని బిడ్డలారా! ప్రసంగి 12వ అధ్యాయము 3-6 వచనములలో ఉన్న వాక్యభాగమును గూర్చి ఆ మాటలు వృద్ధాప్యమునందు మనదేహములోని అవయములయొక్క పనితీరును గూర్చి చెప్పబడియున్నవని తెలుపుటకు ఈక్రింది మాటలు వ్రాయబడెనని గమనించగలరు.

1. ఇంటికావలివారు వణకుదురు,బలిష్టులు వంగుదురు = కాళ్ళువంగిపోవుట
2. విసరువారు కొద్దిమంది అగుటచే పని చాలించుకొందురు= పళ్ళు ఊడిపోవుటవలన నమలలేక పోవుట
3. కిటికీలలో గుండచూచువారు కానలేకయుందురు = కళ్ళు కనిపించకపోవుట
4. తిరుగటి రాళ్ళ ధ్వని తగ్గిపోవును = క్రింది దవడ పైదవడలోని పళ్ళు ఊడుట వలన నమలలేకపోవుట
5. వీధి తలుపులు మూయబడును = చెవులు వినబడలేకపోవడం
6. పిట్ట యొక్క కూతకు ఒకడు లేచుట = గురకపెట్టుట వలన ఆ శబ్ధమునకు వేరేవారులేచుదురు
7. సంగీతము చేయు స్త్రీలు,నాదము చేయువారందరును నిశ్శబ్ధముగా ఉంచబడుదురు =స్వరతంతులుసరిగాపనిచేయవు
8. ఎత్తు చోటులకు భయపడుదురు = మెట్లు ఎక్కుటకు మరియు ఎత్తు ప్రదేశాలకు వెళ్ళుటకు భయపడుదురు
9. మార్గముల యందు భయంకరమైనవి కనబడును = కేన్సర్‌లు (గొంతు,ఊపిరితిత్తులు)
10. బాదం వృక్షం పూవులు పూయును = వెంట్రుకలు తెల్లబడుట
11. మిడుత బరువుగా ఉండును = దేహం బరువుగా ఉండును. కాళ్ళలో శక్తి లేకపోవుట
12. బుడబుడుసరు కాయ పగులును = గుండె పనిచేయుట ఆగిపోవును
13. నిత్యమైన ఉనికి పట్టు కోల్పోవును = శరీరంలోని శక్తినంతటిని కోల్పోవుట
14. వెండిత్రాడు విడిపోవుట = వెన్నుపాము వంగిపోవును
15. బంగారు గిన్నె పగిలిపోవును = మెదడు జ్ఞాపకశక్తిని కోల్పోవును
16. ధార యొద్ద కుండ పగిలిపోవును = యూరినరీ వ్యవస్థ సరిగా ఉండదు
17. బావి యొద్ద చక్రము పడిపోవును = శరీర పనితీరు (cyclic system) సరిగా ఉండదు

ప్రియ దేవుని బిడ్డలారా! మన ఆయుష్కాలమంతా 70సం॥ అధిక బలమున్నయెడల 80సం॥లగును. అయినను వాటి వైభవము ఆయాసమే దుఃఖమే అని మోషే కీర్తనలు 90:10 లో వ్రాసిన విధంగా 60సం॥ దాటిన తర్వాత మనకు అన్ని బలహీనతలు, అనారోగ్యములు వచ్చును. పైన పేర్కొనిన విధంగా మన అవయవాలు సరిగా పనిచేయవు. (ప్రసంగి 12:2 నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము) అనియు, యౌవన కాలమున కాడిమోయుట నరునికి మేలు (విలాపవాక్యములు 3:27) అని వాక్యములో చెప్పబడిన విధంగా మనం ఆరోగ్యంగా ఉన్నప్పుడే ప్రభువుని మన స్వంత రక్షకునిగా అంగీకరించి, ఇంకనూ ప్రభువును అంగీకరించనివారికి సువార్త ప్రకటించుటకు తీర్మానించు కుందాము. దినములు చెడ్డవి కనుక మీరు సమయమును పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు అజ్ఞానులవలె కాక జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి అని ఎఫెసీ 5:15 ప్రభువు సెలవిచ్చిన విధముగా చేయుటకు దేవుడు తన కృపను మనకు అనుగ్రహించును గాక! ఆమేన్.

సీరియల్

# ప్రజాపతి బలియాగం

రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

<u>**2వ సారి నరుల జాతి భూమిమీద విస్తరించినది.**</u>

నోవహుతో దేవుడు - నాకును, మీకును మీతో కూడా నున్న సమస్త జీవరాశులకును మధ్య నేను తరతరములకు ఏర్పరచుచున్న నిబంధన గురుతు యిదే.

<u>**మేఘములో నాధనస్సును నుంచితిని.**</u> అది నాకును భూమికిని మధ్య నిబంధన గురుతుగా నుండును. భూమి పైకి నేను మేఘమును రప్పించునప్పుడు ఆ ధనస్సు కనబడును. అప్పుడు నాకును, మీకును సమస్త జీవరాశులకును మధ్యనున్న నా నిబంధనను జ్ఞాపకము చేసికొందును. గనుక <u>**సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్ళురావు.**</u> ఆ ధనుస్సు మేఘములో నుండును. <u>**నోవహు కుమారులు - షేము, హాము, యాపేతు**</u> వీరి ముగ్వురి సంతానము భూమి మీద విస్తరించెను. రెండవ కుమారుని సంతానమే కనాను దేశములో నున్న ఏడు జాతుల వారు. వీరు భయంకర కార్యములు చేయుచూ వచ్చిరి.

నిమ్రోదు నోవహు యొక్క మునిమనవడు. ఇతని కాలములో బాబేలు గోపురము కట్ట మొదలు పెట్టిరి. దేవుడు వారి భాషను తారుమారు చేసెను. నిమ్రోదు భూమి మీద పరాక్రమశాలియై యుండుటకు ఆరంభించెను. అతడు దేవుని యెదుట పరాక్రమము గల వేటగాడు. నాటి బాబేలు నేటి ఇరాక్. సూర్యుని, చంద్రుని నక్షత్రములను, నవగ్రహములను పూజింప ప్రారంభించిరి బాగ్దాగ్(విగ్రహారాధన) తిరిగి మానవ జాతి పాపకార్యములు చేయుచూ దేవునికి కోపము విసుగు కలిగించుచునే వచ్చుచున్నారు. దేవుడు మానవులను తనకొరకు తన స్వరూపమందు తన పోలికలో చేసుకొన్నారు. కనుక ఆ ప్రేమ మానవుల మీద ఉన్నందువలన మానవుల ద్వారా తన సంకల్పమును నెరవేర్చుకొను ఆశకలిగినవాడై మానవులను తన వారిగా చేయుట కొరకు నోవహు మొదటి కుమారుడైన షేము వంశము నుండి అబ్రహామును ఏర్పాటు చేసుకొని ఆయన సంతానము ద్వారా మానవులందరును ఆశీర్వదించబడాలని నిశ్చయించి తన వృద్ధాప్యములో ఒక కుమారుని ప్రసాదించి ఆయన విశ్వాసమును బలపరచు నిమిత్తము తన ఏకైక కుమారుని తనకు బలిగా ఇమ్మని కోరగా తాను సంశయింపక తన కుమారుడైన ఇస్సాకును బలిగా ఇచ్చుటకు పూనుకొనగా దేవుడు అతని విధేయతను, విశ్వాసమును అంగీకరించి తనకుమారునికి మారుగా పొదలో కొమ్ములు తిరిగిన పొట్టేలును ఇచ్చారు. అబ్రహాము దానిని దేవునికి బలిగా అర్పించాడు.

ఇది యేసుక్రీస్తుకు ముందుగా చూపబడింది. ఇస్సాకునకు ఇద్దరు కుమారులను దేవుడు ఇచ్చినాడు. చిన్నవాడైన యాకోబును దేవుడు కోరుకున్నాడు. యాకోబునకు 12 గురు కుమారులు, ఒక కుమార్తె. యాకోబునకు ఇద్దరు భార్యలు, ఇద్దరు దాదులు(దాసీలు). 11వ వాడగు యోసేపు అతి సుందరుడు. తండ్రి అతనిని ఎక్కువగా ప్రేమించి సొగసైన అంగి కుట్టించాడు. యోసేపు నమ్మకమైనవాడును, యధార్థపరుడు, నీతిమంతుడు. దేవుడు అతనికి భవిష్యత్తులో జరగబోవు విషయములను కలల ద్వారా తెలియజేసియున్నాడు. అన్నలకు అతని మీద అసూయ కలిగి అతని ఇష్మాయేలియులకు అమ్మివేసి తమ్ముని క్రూరమృగము చంపివేసెనని చెప్పి అతని అంగీ రక్తములో ముంచి తండ్రికి చూపి తండ్రిని మోసపుచ్చినారు. తండ్రి చాలా వ్యాకులపడినాడు. ఇష్మాయేలీయులు ఐగుప్తు ఫరోరాజు యొక్క అధికారులలో ఒక్కడగు పోతీఫరునకు అమ్మివేసినారు. పోతీఫరు తన ఇంటి అంతటి మీద యోసేపును అధికారిగా నియమించినారు. పోతీఫరు భార్య అతనిపై కన్ను వేసినది. అనేక పర్యాయములు యోసేపును తనతో శయనింప బలవంతపెట్టినను అతను ఒప్పు కొనలేదు. తన దేవుడైన యెహోవా యందు

భయభక్తులు కలిగినవాడు. దేవుడే అతనికి అన్ని విషయములలో తోడైయుండి కాపాడుచు వచ్చారు. ఒకరోజు పోతీఫరు ఇంటిలోలేని సమయమున పోతీఫరు భార్య యోసేపును బలవంతము చేయుటలో అతని వస్త్రము విడిచి పారిపోయినాడు. పోతీఫరు ఇంటికి వచ్చిన పిదప పోతీఫరు భార్య ఈ హెబ్రీయుడు నాతో శయనింపవచ్చి నన్ను అవమానపరచినాడు. ఇదిగో అతని వస్త్రమని చెప్పి అతని మీద నింద మోపినది. పోతీఫరు అతనిని జైలునందు వేయించినాడు. రాజు యొక్క అధికారులలో యిద్దరు తప్పు చేయుటవలన రాజు వారిని యోసేపు ఉన్న చెరసాలలో వేయించెను. చెరసాల అధికారి ఖైదీలందరిపై యోసేపును నాయకునిగా నియమించెను. ఒకరోజు రాజు యొక్క పానదాయక, భక్షకార అధిపతులు కలలుకని వాటివల్ల భయకంపితులై దుఃఖముఖులై యుండిరి. ఆ విషయము యోసేపునకు తెలియపరిచిరి. వారి కల భావమును యోసేపు వారికి వివరించి చెప్పెను. యోసేపు చెప్పిన ప్రకారము 3రోజులకు పానదాయకునికి తన పదవి తిరిగి ఇవ్వబడెను. భక్షకారుల అధిపతి 3దినములకు ఉరి తీయబడెను. మరికొంత కాలమునకు ఫరోరాజు కల కనెను. పానదాయక అధిపతి చెరసాలలోనున్న యోసేపు తన కలని గూర్చి చెప్పిన విషయము, తనకు జరిగిన విషయం రాజునకు తెలియజెప్పెను. రాజు యోసేపును చెరసాల నుండి రప్పించెను. రాజునకు వచ్చిన కలను దాని భావమును రాజునకు వివరించి చెప్పెను. కల భావము 7సంవత్సరములు విస్తారమైన పంటలు పండుట, 7సంవత్సరములు ఘోరమైన కరువు వచ్చుట. రాజు సంతోషించి తన రాజ్యమందు యోసేపును ప్రధాన మంత్రిగా నియమించెను. అదే కాలములో కనాను దేశములో ఘోరమైన కరువు సంభవించెను. యోసేపు తన తండ్రియైన ఇశ్రాయేలు (యాకోబు)ను అన్నదమ్ములు వారి సమస్త ఆస్తితో పాటు ఐగుప్తుకు రప్పించునట్లు రాజును అడిగెను. రాజు అందుకు సమ్మతించెను. రాజు ఆహ్వానము మేరకు తన తండ్రిని, అన్నదమ్ములను వారి యావదాస్తిని ఐగుప్తు దేశములోనికి తీసుకొని వచ్చిరి. ఐగుప్తు దేశములోని మంచి ప్రదేశమైన గోషేను దేశములో వారు నివశించుటకు ఫరోరాజు ఆజ్ఞ ఇచ్చెను.

ఆ దేశములో రామెసేసను మంచి ప్రదేశములో వారికి స్వాస్థ్యమునిచ్చెను. ఈ ఇశ్రాయేలు జనాంగము బహుగా అభివృద్ధిపొంది విస్తరించెను. ఫరోరాజును, యోసేపును మరణించిరి. యోసేపును ఎరుగని రాజు ఐగుప్తును ఏలనారంభించిరి. ఈ విస్తార జనమునుచూచి వారు ఒకవేళ శత్రువులతో కలసి నా రాజ్యమును జయింతురేమోయని భయమొంది ఈ ఇశ్రాయేలు జనాంగము వృద్ధిచెందకుండు నిమిత్తము మహాభారమైన పనులనుపెట్టి వారిని బహుగా కష్టములపాలు చేసెను. మరియు మగపిల్లలందరిని పురిటిలోనే చంప మంత్రసానులకు ఆజ్ఞాపించెను. ఆ కాలములో మోషే జన్మించెను. అతని తల్లి జమ్ముపెట్టె చేసి నైలు నదిలో జమ్ము విస్తారముగానున్నచోట ఆ పెట్టెలో పెట్టి అచ్చటనుంచెను. అతని అక్క మిరియము కావలి యుండెను. రాజు కుమార్తె తన చెలికత్తెలతో స్నానము చేయుటకు నైలునదికి వచ్చు వాడుక కలదు. ఆమె ఒకరోజు స్నానమునకై వచ్చి జమ్ములో చిన్నపిల్లవాని ఏడ్పువిని చెలికత్తెలను పంపి ఆ చిన్న వానిని తన రాజనగరమునకు తీసుకొనిపోయి అతనిని పెంచుటకు ఒక దానిని ఏర్పాటు చేయదలచినది. ఆ సమయములో మిరియాము రాజకుమార్తెతో మాట్లాడి తల్లినే దాదిగా ఏర్పాటు చేసినది. ఆమె కుమారుని ఇంటికి తెచ్చుకొని రాజకుమారి ఆధ్వర్యంలో ఆయనను పెంచినది. పెద్దవాడగుచు ఐగుప్తు విద్యలన్నియు నేర్చుకొన్నాడు. ఒకరోజు తన జాతికి చెందిన ఇశ్రాయేలీయుడును, ఐగుప్తీయుడును పోట్లాడుచుండగా ఈ మోషే ఐగుప్తీయుని చంపినాడు. మరొక రోజు ఇశ్రాలేయులిద్దరూ పోట్లాడుచుండగా వారిని హెచ్చరించగా అందులో ఒకడు ఐగుప్తీయుని చంపినట్లు చంపచూచుచున్నావా? నీవు మాకు తీర్పరివా? అనుటలో మోషే ఫరోరాజునకు భయపడి పారిపోయినాడు. మిద్యాను యాజకుడైన యిత్రో వద్దచేరి అతని గొర్రెల మందను మేపుటకు నియమింపబడ్డాడు.

(సశేషం)

# శాశ్వత రక్షణ

**(రక్షణ యొక్క శాశ్వత భద్రత)**

ఇశ్రాయేలు మతాధికారులు ఆనాటి లోకాధికారులతో (పిలాతు అధికారములోని రోమా ప్రభుత్వములో) కలసి క్రీస్తును తిరస్కరించి సిలువకు అప్పగించారు. విశ్వాసులముగా మనము ఎప్పుడైతే మన విశ్వాసము నుండి ఇహలోకములో కలసిపోతామో అప్పుడు (2తిమోతి 4:10) మనలను విమోచించడానికి మరణించిన యేసును మరలా సిలువకు అప్పగించి, ఆయనను బహిరంగముగా అవమానపరచుచున్నాము. (గలతీ 1:4) మనపాపముల కొరకు మరణించిన రక్షకుడు మనకు కావాలి. మనము నిత్యతీర్పు నుండి విడుదల కోరుచున్నాము. దేవుని ఉచిత బహుమానమైన నిత్యజీవమయితే మనకు కావలికాని మనము విధేయతామార్గము నుండి తొలగి పోతున్నాము. గొర్రెపిల్లను వెంబడించడానికి మనము ఇష్టపడటం లేదు. ఏశావు-తండ్రియైన ఇస్సాకు ద్వారా వచ్చిన జీవమును తిరస్కరించడం లేదు. అయితే అతడు ఒక్కపూట భోజనం కోసం తన జన్మహక్కును అనగా జన్మ ద్వారా వచ్చే హక్కును యాకోబుకు అమ్ముకున్నాడు గాని జన్మను కోల్పోలేదు. అందుకే "ఏశావు ఆ తర్వాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచూ దాని కోసరము శ్రద్ధతో వెదకినను మారుమనస్సు పొందనవకాశము దొరకక విసర్జింపబడెను". (హెబ్రి 12:17) ఏశావు ఇస్సాకు కుమారుడుగా తన జన్మ పోగొట్టుకోలేదు కాని, అయితే తన జన్మ ద్వారా వచ్చిన హక్కును, తండ్రి ఆశీర్వాదాల్ని పోగొట్టుకొని జీవిత సంపూర్ణతను పొందలేకపోయాడు. ఆ తర్వాత ఎంత ఏడ్చినా ప్రయోజనం లేకపోయింది. అదే విధంగా ఇశ్రాయేలు కూడా కాదేషు బర్నియాలో తమ ఐగుప్తు బానిసత్వ విడుదల వారికి నూతన జన్మ, వాగ్ధాన దేశమైన కానాను వారి హక్కు, దేవునిచే యివ్వబడిన వాగ్ధాన భూమిని పోగొట్టుకొని ఆ తర్వాత అందులో ప్రవేశించడానికి ఎంత ఏడ్చినా దానిలో అడుగుపెట్టలేకపోయారు. (సంఖ్యా14:39) వారు ఎంత దుఃఖించినా దేవుని వైఖరిలో ఏమీ మార్పు కలిగించలేకపోగా వారు ఆ వాగ్ధాన భూమిలో ప్రవేశించ డానికి ప్రయత్నించినా అక్కడ నివశించేవారు వారిని వెళ్ళగొట్టారు. ఎందుకంటే దేవుడు వారితో లేనందుననే. కనుక విశ్వాసులు అవిధేయత వలన పోగొట్టుకొనునది క్రీస్తుయేసు వలన మనకు "నిత్యజీవము" కాదు గాని క్రొత్త నిబంధనలో వివరించబడిన రాబోవు క్రీస్తు రాజ్యమునకు పాత నిబంధనలో సాదృశ్యమైన భౌతికమైన కానాను మాత్రమే పోగొట్టుకుంటాము.

"ఈ కారణమున మనకు **హెబ్రీ పత్రిక**లో అనేకమైన హెచ్చరికలు ఇవ్వబడినవి. కావున మనము వినిన సంగతులను విడిచిపెట్టి కొట్టుకొనిపోకుండునట్లు వాటియందు మరి విశేష జాగ్రత్త కలిగియుండవలెను"(2:1) "సహోదరులారా, జీవము గల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్ట హృదయము మీలో ఎవనియందైనను ఒకవేళ ఉండునేమోయని జాగ్రత్తగా చూచుకొనుడి(3:12)" ఆయన యొక్క విశ్రాంతిలో ప్రవేశించుదమను వాగ్ధానము యింక నిలిచియుండగా, మీలో ఎవడైనను ఒకవేళ ఆ వాగ్ధానము పొందకుండ తప్పిపోవునేమో అని భయము కలిగియుందము (4:1) మీకు బుద్ధి చెప్పుచున్న వానిని నిరాకరింపకుండునట్లు చూచుకొనుడి. భూమి మీద నుండి బుద్ధి చెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనక పోయిన యెడల పరలోకము నుండి బుద్ధి చెప్పుచున్న వానిని విసర్జించు మనము తప్పించుకొనకపోవుట మరి నిశ్చయము కదా (12:25) హెబ్రీ పత్రిక 6వ అధ్యాయములో పరలోకము నుండి వర్షమును గ్రహించి మంచి ఫలములు లేక ముళ్ళ పొదలు మొలిపించు ఒక భూమివలె మనలను పోల్చి ముగించబడుచున్నది.

ఇక్కడ మూలవిషయం భూమి కాదు కాని, ఆ భూమి ఎలాంటి ఫలాలనిస్తుందనేదే. మంచి ఫలములు ఫలింపని ఆ భూమి నశింపజేయబడలేదు కాని అందులో ముళ్ళ పొదలు,తుప్పలు నశించునట్లు కాల్చివేయబడింది.

1 కొరింథీ 3వ అధ్యాయములో వివరించబడిన పోలిక ప్రతి విశ్వాసిలో యేసుక్రీస్తు వేసిన పునాదిని గూర్చి నేడు ఆ పునాది మీద కట్టబడిన కట్టడమును గూర్చి మాత్రమే. పునాది అగ్ని చేత కాల్చివేయబడలేదు.ఆ పునాది మీద వేయబడిన పనికిరాని వస్తువులు మాత్రమే కాల్చివేయ బడినవి. మనము దేవుని వ్యవసాయ భూమియైయున్నాము (1 కొరింథీ 3:9). జీవమునకును, భక్తికిని కావలసిన వాటినన్నిటిని అనుగ్రహించాడు (2 పేతురు 1:3) మరియు క్రీస్తునందు పరలోకము యొక్క ఆశీర్వాదముల చేత నింపబడుచున్నాము(ఎఫెసీ 1:3) మనము ధర్మశాస్త్రము విషయము మృతులమై దేవుని కొరకు ఫలించునట్లు క్రీస్తు ద్వారా లేపబడినాము (రోమా 7:4) ప్రియ విశ్వాసీ! విషయమేమంటే మన జీవితాలు దేవుని కొరకు ఏ విధమైన ఫలాలనిస్తున్నాయి? మనము ఆత్మ ఫలములను ఫలిస్తున్నామా లేక శరీర కార్యములను ఫలిస్తున్నామా? (గలతీ 5:19-23) ఇక్కడ ముఖ్య విషయమేమంటే నిత్యజీవమును పోగొట్టుకొనుట కాదు కాని దానినాధారము చేసుకొని క్రీస్తుతో పరలోక రాజ్యములో (వెయ్యేండ్ల పరిపాలనలో)స్థలము సంపాదించుకొనుట ప్రాముఖ్య మైయున్నది.

ఈ మాటలు యేసుప్రభువు చాలామార్లు చెప్పాడు. లూకా 2:22,27 లో జనాంగముల మీద అధికారము గలవారిని గూర్చి మాట్లాడుచున్నాడు.అయితే ఇక్కడ యోగ్యులు, పొందపోవువారు అను మాటలు దేవుని ఉచిత బహుమానమైన నిత్యజీవమును గూర్చి కాదని గమనించాలి. "నిత్యజీవమును పొందుటకు యోగ్యమైన కార్యములను ఎవరును చేయలేరు" మీరు విశ్వాసము చేత కృపద్వారానే రక్షింపబడియున్నారు.ఇది మీ వలన కలిగినది కాదు,దేవుని వరమే.అది క్రియల వలన కలిగినది కాదు కనుక ఎవడును అతిశయపడ వీలులేదు.(ఎఫెసీ 2:8-9) ఈ విషయంలో ఏ విధమైన వివాదము లేదు.దేవుని వలన జన్మించిన వారు మొదట రాజ్యమును, నీతిని వెదకాలి(మత్తయి 6:33).మనము ఇంకా చిన్నపిల్లలుగానే ఉండాలని దేవుడు కోరుట లేదు కాని మనము ఎదిగి ఆయన కుమారులుగా రాబోవు యుగములలో (వెయ్యేండ్ల పరిపాలనలో) ఆయనతో కూడా పరిపాలించువారై యుండాలని కోరుతున్నాడు.

ఈ విధంగానే హెబ్రీ 10:36-31 లోని భాగము కూడా కొంతమందిని కలవరపరుస్తుంది.మనము బుద్ధిపూర్వకముగా చేసిన పాపము కూడా యేసుక్రీస్తు వారు సిలువలో చేసిన కార్యము ద్వారా క్షమించబడదు.మనము నిత్యతీర్పు తప్పించుకోలేమని తెలియజేస్తున్నట్లు కన్పిస్తుంది. బుద్ధిపూర్వకమైన పాపము దేవునికిని, ఆయన వాక్యమునకును అవిధేయతయే.అది మన యజమానుని తిరస్కరించడమే(1పేతురు 2:1) మనకివ్వబడిన ఆజ్ఞ నుండి తొలగిపోవుటయే(2పేతురు 2:21) మరియు ప్రభువును, రక్షకుడు లేకుండా జీవించుటయే.మరల అరణ్యములోని ఇశ్రాయేలీయులను ఒక్కసారి గుర్తుచేసుకుందాము. ప్రత్యక్షగుడారము, బలులు అనునవి పరిశుద్ధుడైన దేవునితో వారు సహవాసము కలిగి యుండుటకు యివ్వబడినవి. ఒక్కసారే పస్కా గొర్రెపిల్ల రక్తము ద్వారా వారు విమోచించబడి ఐగుప్తులో నుండి బయటకు వచ్చారు.పస్కా ఒక్కసారే జరిగినా అది ప్రతి సంవత్సరము ఆచరించబడుచున్నది.అలాగే ఆయన రక్తము మనలను దినదినము మనము శుద్ధులమై ఆయనతో నడిపించుటకు సహాయము చేయుచున్నది.దేవునిపై తిరుగుబాటు చేసి దూరమైన ఇశ్రాయేలీయులను దేవుడు కనికరింపక భౌతికమైన మరణమును,శిక్షను వారిమీదకు పంపించాడు.(సంఖ్యా 1:532-36) (ద్వితీ 21:20-21) అంతకంటే పెద్ద శిక్ష ఉందా?రాబోవు వెయ్యేండ్ల పరిపాలనలో క్రీస్తుతో పరిపాలించే భాగ్యాన్ని,ఆనందాన్ని పోగొట్టుకొని చీకటిలో ఏడ్పుతో,పండ్లు కొరుకుచూ అన్ని సంతోషాల్ని పోగొట్టుకోవటమే శిక్ష. ఇది యేసుక్రీస్తు సిలువ కార్యమును నిర్లక్ష్యముతో కాళ్ళక్రింద త్రొక్కివేయు వారికి, తీర్పును పరిశుద్ధపరచిన దేవుని అనుదిన జీవితములో అవమానపరచు వారికి,పరిశుద్ధాత్మను దు:ఖపరచువారికి, ఆయన రూపములోనికి మార్చబడక,ఆయన రాకడ కొరకు సిద్ధపడని వారికి ఇది హెచ్చరికయైయున్నది.

(సశేషం)

# అమృతధార

(కొండెపోగు బి. డెవిడ్ లివింగ్‌స్టన్, మార్కాపురం)

ప్రఖ్యాత భారతీయ చరిత్రకారులను వారి పదవుల నుండి తప్పించి,చరిత్రను తమకు అనుకూలంగా మార్చు కునేందుకు కొన్ని శక్తులు కుట్రపన్నుతున్నట్లు తెలుస్తుంది.

ఇలా ఎన్ని పోకడలుపోయినా జరుగుతున్నదేమిటో తెలుసుకోవడం విజ్ఞులకు కష్టం కాదు. ఈనాగరికత రూపురేఖల్ని మసిపూసి మార్చవచ్చేమో కాని క్రీస్తులోని నవజీవనం అనేనాగరికతా సంస్కృతులు ఏశక్తులకు లోబడవు.

**జీవ జలధార**

నీటికి శుద్ధి చేసే గుణమే కాదు, స్వస్థపరిచే శక్తి కూడా వున్నది. మనిషి శాపానికి గురి కాకముందు.....ఏదేను నుండి ప్రవహించిన ఆ నాలుగు నదుల్లోని నీరు ఎంతో విలువైనది. అది స్వస్థత శక్తి కలిగి వుండేది.

ప్రకటన గ్రంథంలోని 22వ అధ్యాయములో గొర్రె పిల్ల సింహాసనం నుండి ఒక నదిని చూడవచ్చు. అది జీవజలనది. అదే అమృతధార!

ఆ నదికి రెండు తీరాల వెంబడి జీవవృక్షములు వున్నట్టు చూస్తాము. ఆ వృక్షపు ఆకులు జనములను స్వస్థపరచుటకు ఉపయోగపడతాయని పేర్కొనబడింది. జీవజలనది ఒడ్డున వున్న వృక్షానికి స్వస్థత శక్తి వుంటే? దేవుని సింహాసనము నుండి మొదలైన అమృతధారకు స్వస్థత శక్తి వుండదా? తప్పక వుంటుంది. ఆ వృక్షాల ఉనికి నదిపైననే ఆధారపడివుంటుంది కనుక అందుకే అవి ఆకువాడక తమ కాలమందు ఫలమిస్తూ వున్నాయి.

జనములను స్వస్థపరిచే ద్రవం జీవవృక్షపు కొమ్మల్లో, రెమ్మల్లో, ఆకుల్లో చేరడానికి కారణం జీవజలనదే! అందుచేత నీటికి స్వస్థపరిచే గుణం వుంది.

**నీరు – స్వస్థతా శక్తి:**

యేసుప్రభువుల వారు గ్రుడ్డి బిచ్చగాణ్ణి బాగుచేసిన సందర్భంలో వాడిని సిలోయము కోనేటిలోని నీళ్ళతో తన కళ్ళు కడుగుకొమ్మని చెప్పారు. ఆ క్షణంలో ఆ నీటిని ప్రభువు తన అనంతశక్తితో నింపారు. నీటికి స్వస్థత శక్తి ప్రసాదించారు. గ్రుడ్డివాని విధేయతను పరీక్షించారు.

ఆ రీతిగా నీటికి ఉన్న స్వస్థతశక్తిని దేవుడు అప్పటికప్పుడు పునరుద్ధరించాడు. అయితే తాత్కాలికంగానే అలా చేశారు. పాతనిబంధన లోనికి దృష్టిసారిస్తే 2వ రాజులు 5వ అధ్యాయములో సిరియా సేనాని అయిన నయమాను కథ చూడవచ్చు. ఇతడు కుష్టు వ్యాధి పీడితుడు. స్వస్థతకై ఎలీషా ప్రవక్త వద్దకు పరుగుపరుగున వచ్చాడు. ప్రవక్త ఇతన్ని యోర్దాను నదిలో ఏడుసార్లు మునగమని చెప్పాడు. నయమానుకు కోపం వచ్చింది. ప్రవక్త వద్ద నుండి వెళ్ళి పోయాడు. అయితే మొదట తిరస్కరించినా దైవజనుడు చెప్పినట్లు నదిలో ఏడుసార్లు మునిగాడు. గొప్ప అద్భుతాన్ని చవిచూశాడు. తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు. నయమాను శుద్ధుడయ్యాడు. రోగం పూర్తిగా తొలగి పోయింది.

ఆ క్షణం ఆ నది దైవజనుని మాటతో అమృత ధారగా మారిపోయి నయమానును స్వస్థపరచింది. మానవాళి ఏదేనులో శపించబడక పూర్వం వున్న ఈ అపూర్వశక్తిని దేవుడు నీటికి అడపాదడపా పునరుద్ధరించాడు. మానవాళి శపించబడిన తర్వాత కూడా దేవుడు, నీటికి స్వస్థతశక్తిని రవ్వంత మిగిల్చాడు. బేతెస్థ కోనేటి వద్ద 38ఏళ్ళ తరబడి వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తి గురించి యోహాను సువార్త 5వ అధ్యాయములో చూస్తాం.

ఆ కోనేటి నీటిని ఆయా సమయాల్లో దూత కదిలించేవాడు. అపుడా నీళ్ళు ఔషధజలంగా మారిపోయేవి. ఆ నీటిలో వెంటనే దిగిన వ్యక్తి స్వస్థుడయ్యేవాడు. అంటే ఆ నీళ్ళు అడపాదడపా స్వస్థపరిచే శక్తిని పొందేవి. శపించక పూర్వమున్న నీటిగా దేవుడు వాటిని తాత్కాలికంగా మార్చేవాడు.

యోహాను 5:1–9 వరకు చదవండి. రోగగ్రస్థుని జీవజలమైన నీటితో యేసుప్రభువు స్వస్థపరచినట్లు దానిలో పేర్కొనబడింది. ఇప్పటికీ నీరు అనేక రోగాల్ని బాగు చేస్తుంది. నీటి ద్వారా రోగాల్ని నయంచేసే "హైడ్రోథెరపీ" ని మనిషి నేర్చుకున్నాడు.

నీటికి ఔషధ గుణం నిక్షేపంగా ఉంది. నీళ్ళు తక్కువగా తీసుకోవడంవల్ల మూత్రపిండాల్లో రాళ్ళు ఏర్పడుతున్నాయి. డీహైడ్రేషన్ సంభవిస్తున్నది. దీన్నే అతిసారం

అంటారు. నీరు తీసుకోకపోతే తిన్నది జీర్ణం కాదు. విసర్జన క్రియ సక్రమంగా జరగదు. నీరు ఎక్కువగా కోల్పోతే అపస్మారక స్థితికి చేరుకుంటాం.

**మంత్రం:** అప ఇ ద్వాన ఉ భేషజీ రాపో అమీ వ చాతనీ అపో విశ్వాస్య భేషజీ స్తాస్తావ ముంచంతు

క్షేత్రియాత్ (ఋగ్వేదము)

(వేద సార రత్నావళి ఉప్పులూరి గణపతి శాస్త్రి)

**తాత్పర్యం:** ఉదకములు స్నానము, ఆచమనము మున్నగు వాటిచే సుఖహేతువులు లేక ఔషదీ రూపముగ పరిణితముగుచు రోగమును ఉపశమింపజేయును.

కనుకనే ఉదకములు సర్వరోగమును నశింపజేయుటకు కారణములు. అట్టి ఉదకములు ఓరుగ్ణుడా! నీకు రోగచికిత్స చేయును గాక!

**యేసు - ఔషధీజలం**

నీటికి ఔషధశక్తి దేవుడిచ్చినదే! అసలు ఆయనే స్వస్థపరిచే జీవజలధార! రోగచికిత్స చేసే అమృతధార.

మత్తయి 21:14లో ఇలా వుంది. "గ్రుడ్డివారును, కుంటివారును దేవాలయములో ఆయన యొద్దకు రాగా ఆయన వారిని స్వస్థపరిచెను".

"నానావిధ రోగముల చేత పీడింపబడిన అనేకులను స్వస్థపరిచి......మార్కు 13:4 "

యేసు స్వస్థపరుస్తూ సంచరించిన దేవుడు. ఆయన స్పర్శలో, వాక్కులో, వస్త్రపుచెంగులో స్వస్థతశక్తి వుంది. ఆయన మహావైద్యుడు. యేసు అనే ఈ జీవజలప్రవాహం సకల రోగాలకు ఏకైక పరిష్కారం. ఆయన మన ఔషధీజలం. పాపరోగ విమోచనే కారణం.

"నిశ్చయముగా ఆయన మన రోగములను భరించెను. మన వ్యసనములను భరించెను. మన వ్యసనములను వహించెను. ఆయన పొందిన దెబ్బల చేత మనకు స్వస్థతకలుగుచున్నది" యెషయా 53:4

నేను ఈ మధ్య చదివిన ఒక మెడికల్ మ్యాగజైన్‌లో వ్రాయబడినదేమంటే మనిషికి వచ్చే ప్రాణాంతక వ్యాధుల మొత్తము సంఖ్య ముప్పై తొమ్మిదట.

అందుకనే కాబోలు జగద్రక్షకుడైన ప్రభువు మన రోగాల్ని భరిస్తూ ఒకటి తక్కువ నలువది దెబ్బలు తిన్నాడు. మనకు ప్రతిగా సిలువలో బలి అయ్యాడు.

ఈ అమృతధారలో, ఈ ఔషధీజలంతో నీవు పాపరోగ విముక్తుడవయ్యావా?

(సశేషం)

---

**4 వ పేజి తరువాయి భాగం**

సౌకర్యములుండవని తలంచుకొంటూ ఉన్నావు. ఒకవేళ దేవుడు నిన్ను ఈ దినం పిలిస్తే నీ భార్యాపిల్లలను ఎవరు చూచుకొంటారు? అని అడిగినట్లు నాకు ఒక తలంపు కలిగినది. అప్పుడు కన్నులు తెరచి చూచినాను. ఎవరూ లేరు. అప్పుడు అనుకొన్నాను నిజంగా దేవుడు నాకు నాకుటుంబమునకు తోడుగా యుంటాడని తలంచి దేవునికి స్తోత్రము చేసి ఏమయినసరే నేను దేవుని సేవకు వెళ్లాలి అని ధృఢ నిశ్చయము చేసికొని మరుసటి దినము ఆఫీసుకు వెళ్లి, మా హెడ్మాస్టరు గారితో అయ్యా దేవుని సేవకు నాకు పిలుపున్నదండీ అని అన్నాను. అప్పుడాయన అయ్యా ఈ మాట ధృడంగా చెప్పగలవా అని అన్నప్పుడు ఔనని ధృడంగానే చెప్పుచున్నానంటిని. సరి మీరు వెళ్లండని చెప్పిరి. అప్పుడు మా నాన్న మాట జ్ఞాపకము వచ్చింది.

(సశేషం)





**ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్స్ట్) పరిచర్య**

**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో 9908822365 నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు



సాక్ష్యము

# అవనిగడ్డ శంకరరావు

N.T.R unversity of Health Service, Vijayawada

మా పితరులకాలము నుండి మేము హైందవ అగ్నికులక్షత్రియులము (జాలరులము). స్వస్థలము గన్నవరం దగ్గర తేలప్రోలు పట్టణము. అయితే మా పితరులు ఎవరూ వృత్తిధర్మము అనుసరించలేదు.మాతండ్రిగారి తండ్రి రామయ్యగారికి అయిదుగురు సంతానము. అందరు మగపిల్లలే. మా తండ్రిగారు మూడవవాడు.

మా తండ్రిగారికి కార్పెంటర్ పనిలో నైపుణ్యము కలిగియున్నందున బ్రతుకుదెరువుకోసం విజయవాడ పడమట లంకలో కాపురంచేస్తూ జీవించారు. మా తల్లిదండ్రులు హిందూసాంప్రదాయములో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు ప్రార్ధనలు చేసేవారు కనుక నాకు కూడ చిన్నతనమునుండి హిందూమతమంటే ఆసక్తి గౌరవము కలిగియున్నాను.

మేము నలుగురు సంతానము. మొదటముగ్గురు ఆడపిల్లలు జన్మించారు. మగపిల్లవాని కొరకై శివపూజలు, వ్రతాలు చేస్తే నాల్గవసంతానముగా నేను జన్మించానని శంకర్ అని పేరుపెట్టారు. నా ఎలిమెంటరి విద్య , హైస్కూలు తేలప్రోలులోనే సాగింది. కుటుంబ భారము వలన చదువు అంతటితోటి ఆపివేశారు. విజయవాడలో ఐ.టి.ఐ (1970-72) పూర్తిచేసాను. ఉద్యోగం కొరకు ఎన్నో ప్రయత్నాలు చేసాను. విజయవాడలో ఉండే మా రెండవ అక్క రత్నమాణిక్యము- బావ జనార్ధనరావు గారింట్లో ఉండి ఎంప్లాయ్‌మెంటు చేయించి ఎన్నో ఇంటర్వ్యూలకు వెళ్ళాను కాని ఫలితంలేక పోయింది.

మా నాన్నద్వారా అబ్బిన విద్య కార్పెంటరీ విజయవాడలో చేస్తుండేవాడిని.

మా అక్కకు ఇద్దరు అమ్మాయిలు. పెద్దమ్మాయి పేరు పార్వతి. ఆమెతో నాకు వివాహము జరిగించవలెనని వారి కోరిక. యుక్తవయస్సు వచ్చినప్పుడు ఆమెకు అస్వస్థత కలిగినది. ఎన్నో ఆస్పత్రులకు తిప్పారు. ఎన్నో దేవుళ్ళకు పూజలు చేశారు. కాని రెండు సం॥లలో ఎటువంటి స్వస్థతకలుగలేదు - పైగా ఆమె మరణస్థితికి చేరుకొన్నది.

పడమటిలంకలోని మాయింటి ప్రక్కన ఒకవైశ్య కుటుంబమువారు యేసుప్రభువును విశ్వసించారు. మాపరిస్థితి అంతా ఎరిగినవారు. ఒకరోజు "మీరు ఎందరో దేవుళ్ళను అమ్మాయికి స్వస్థత కలగాలని పూజించారు. కాని లాభంలేకపోయింది. యేసుప్రభువు ప్రేమగల దేవుడు, మనకొరకు మన పాపములకొరకే కాక మన రోగముల కొరకు కూడా ఆయన సిలువలో మరణించి తిరిగిలేచాడు కనుక మీరు యేసుప్రభువును నమ్ముకొనండని" చెప్పారు. పకీరుగూడెం దగ్గరనున్న కరుణమ్మగారి పెంతెకోస్తుప్రార్ధనా మందిరమునకు తీసుకొని వెళ్ళారు.

కరుణమ్మగారు మిగిలిన విశ్వాసులు కలసి ప్రేమతో పార్వతి స్వస్థతకొరకు ఉపవాసముండి ప్రార్ధనలు చేసారు. ఆమె స్వస్థపరచబడింది. అప్పటినుండి మాతల్లి , మాఅక్కగార్లు యేసునందు విశ్వాసముంచి ప్రార్ధనలకు వెళ్ళే వారు. పార్వతి కూడా విశ్వాసురాలైనది. మా తల్లిగారు నన్ను కూడా ప్రార్ధనలకు రమ్మని పిలుస్తుండేది. కాని నేను ఎన్నడు వెళ్ళలేదు.

ఒక ఆదివారమంతా మూడు సినిమాలు చూసి రాత్రి ఒంటిగంటకు ఇంటికి వచ్చాను. లోపలగదిలో నాతల్లి "అయ్యా! ఎవరూ నశించటం నీకు ఇష్టంలేదు కదా మరి నా కుమారునికి మారుమనస్సు అనుగ్రహించు, నీయందు విశ్వాసము కలుగజేసి రక్షించు" అని ఏడుస్తూ ప్రార్థించటం చూసాను. అప్పుడు అమ్మకు, అక్కకి జ్ఞానములేకుండా రాత్రులు, పగలు ఇలా ప్రార్ధన చేయటం ఏమిటనుకొన్నాను. రాత్రి నిద్రపోతూ దాదాపు తెల్లవారి 3గంటల ప్రాంతములో పెద్దగా కేకవేసానని అందరూ చెప్పుకొంటున్నారు. నేను ఆవిషయం పట్టించుకోలేదు.

తర్వాత ఒకరోజున నన్ను మా అమ్మ బలవంతము మీద పెంతెకోస్తు చర్చికి తీసుకెళ్ళింది. ప్రార్ధనలో అందరితోపాటు మోకరించాను. ప్రార్ధనలో దర్శనము - నా మెదడులోనుండి ఓ చిన్నకప్ప బయటకు వచ్చి క్రిందపడటం చూసాను. కండ్లు తెరచిచూస్తే ఏమీలేదు.

నాకు 1984లో గవర్నమెంటు జైలు డిపార్టుమెంటులో ఉద్యోగమునకు ఇంటర్వ్యూ వచ్చింది.

అప్పుడు మాతల్లిగారు పదమటలోవుండే వేణుగోపాలరావు గారితో (బ్రాహ్మణుడు) ప్రార్థనచేయించుకో నీకు మంచిదని చెప్పి నన్ను ఆయన దగ్గరకు తీసికొని వెళ్ళింది. ఉదయం 6గంటలకు ఆయన డ్యూటికి సిద్ధపడియున్నారు. ఆయన టెలిఫోను డిపార్టుమెంటులొ ఆఫీసరుగా పనిచేస్తున్నారు. ఆయన నన్ను దగ్గరకు పిలచి తలమీద చేయిపెట్టి ప్రార్థించు చుండగా నాలోని పిరికితనమంతా పోయినట్లుగా అనిపించింది. ఒకరకమైన ధైర్యము నాలోప్రవేశించినట్లుగా నేను గమనించాను.

ఇంటర్వ్యూలో అన్ని ప్రశ్నలకు ధైర్యంగా జవాబు చెప్పాను. ఆఫీసర్లుకూడా అన్ని ఒప్పుకొన్నారు. కాని నాకు ఎత్తు తక్కువ కనుక ఉద్యోగం ఇవ్వలేదు.

ఆర్థికముగా చాల ఇరుకులో ఉండేవాడిని. వేణుగోపాలరావుగారంటే అభిమానం కలిగి ఆయన దగ్గరకు తరచుగా వెళ్ళేవాడిని. ఓరోజు ఆయన నాతో మాట్లాడుతూ - శంకర్ నీకు గవర్నమెంటు ఉద్యోగం వస్తుంది అని చెప్పాడు.

తర్వాత 1984 సెప్టెంబరు 5న విజయవాడలో పార్వతితో నాకు వివాహము జరిగింది. 1985 మే 5న వేణుగోపాలరావుగారి దగ్గర బాప్తీస్మము తీసుకొన్నాను. ఆయన మందిరమునకే (గెత్సమనే) హాజరయ్యేవాడిని.నా భార్య పెంతెకోస్తు సంఘమునకే వెళ్తుంది.

నేను అనేకపర్యాయములు ఎంప్లాయ్‌మెంటు ద్వారా ఇంటర్వ్యూలకు వెళ్ళేవాడిని కాని విసుకుచెంది రెన్యూవల్ చేయించకపాయినా సీనియారిటివుందని నా పేరు ఇంటర్వ్యూలకు పంపేవారు. 1986 నవంబరులో యన్.టి.ఆర్ యూనివర్సిటి ఆఫ్ హెల్త్ సర్వీసెస్‌లో ఇంటర్వ్యూ వచ్చింది. కాని వయస్సు పెద్దదైనందున ఉద్యోగము రాలేదు. నేను నిరాశచెంది ఓ ప్రభువు బిడ్డని ఏదైనా రెకమెండేషన్ కొరకు అడిగాను. ఆయన అయ్యా! నీకు దేవుని వాగ్దానమున్నది, కనుక నీవు మనుష్యుల రెకమెన్‌డేషన్ కొరకు ప్రయత్నించవద్దు- ప్రార్థించు అన్నాడు. అప్పుడు సిగ్గుపడి ప్రభువును ప్రార్థించాను.

అదే సమయములో రాష్ట్రరాజకీయాలలో మార్పులు జరిగాయి.నాదెండ్ల భాస్కరరావు ఛీఫ్ మినిష్టరు అయి - ఉద్యోగములకు అయిదు సంవత్సరములు వయోపరిమితి పెంచినట్లు జీ.వో. వచ్చింది.అందువలన నాకు ఇక్కడ ఉద్యోగం వచ్చింది.అప్పుడు నేను దేవుడు నాకు ఇచ్చిన వాగ్దానమును నెరవేర్చుటకొరకు ప్రభుత్వమును కూడా మార్చగలడు-నేను అవిశ్వాసినే అనుకొని బాధపడ్డాను.

నా మొదటి జీతం 910రూపాయలు.ప్రథమ ఫల అర్పణగా మొత్తం దేవునికి సమర్పించాను.నా దగ్గర డబ్బులు ఏమీ లేవు.అంతకు ముందు చేసిన అప్రెంటెస్ జీతం 110రూ.దాంట్లో మరలా 10రూ. చందా ఇచ్చి మిగిలిన 100రూ.ఇంట్లో సరుకులు తెచ్చాను.ఆశ్చర్యకరముగా ఆనెలంతా ఆడబ్బు సరిపోయినది.

వేణుగోపాల్‌గారు సంఘములోవాక్యము చెపుతూ దేవుడు మానవులకు ఏ విషయములో అచ్చియుండువాడు కాదు.మీరు 10రూ.ఇస్తే 100రూ.ఇస్తాడు అని చెప్పారు.వెంటనే నేను చందా పెట్టెలో అయిదు రూపాయలు వేసి - ప్రభువా!నీవు నాకెన్నిరెట్లు ఇస్తావు?అని మనసులో అనుకొన్నాను.ఆ రోజే ఇంటికి వచ్చి సాయంకాలం 4గం॥ ప్రాంతములో నిద్రపోయాను.

ఆ రోజుల్లో తాటాకుపాకలో నివసిస్తున్నాను.ఆ రోజుల్లో వంటకి పొట్టు పొయ్యి వాడేవాళ్ళము.మాయింటికి నా స్నేహితులు వచ్చారు. వాళ్ళకు కాఫీ పెట్టమన్నాను. నాకు నా భార్య కాఫీ పెట్టింది.ఇంతలో నాకు ఒక స్వరము వినబడుతుంది.శోదనలో పడిపోకుండా ప్రార్థించుము అని వినబడింది.వెంటనే నేను మోకాళ్ళమీద వంగి ప్రార్థించుచూ అలాగే నిద్రలోనికి వెళ్ళిపోయాను.ఈలోపల పొట్టు ప్రక్కన ఉన్న కర్టన్ గాలికి పొయ్యిమీదనుండి నిప్పులు అంటుకొని ఇంటి మీదకు ప్రాకాయి.అప్పుడు కేకలు వేయటంతో అందరువచ్చి ఆర్పివేశారు.ఒకవేళ ఇళ్ళంతా కాలిపోతే ఎంత నష్టం?కనుకే ఆ నష్టాన్ని ప్రభువు తన స్వరముతో నన్ను హెచ్చరించుటకు చెప్పించబడింది.కాబట్టే అయిదు రూపాయల చందాకిగాను ఎన్నిరెట్లు దీవెన ఇప్పుడు పొందానో గ్రహించాను.

ఒక వారం తర్వాత వేణుగోపాల్‌గారు మాయింటికి వచ్చి - అయ్యా!ఈ పాక పీకి బిల్డింగ్ వేయించు అని ప్రార్థనచేసి వెళ్ళారు.దేవుని వాగ్దానం ప్రకారం నా దగ్గర తగినంత డబ్బు లేకపోయినా ఆయన దీవెన ద్వారా చిన్న డాబాలో ఇప్పుడు నివసిస్తున్నాను.

1986లో బోకినాల ఇశ్రాయేలుగారు

యన్.టి.ఆర్.యు.హెచ్. లో ఉద్యోగానికి వచ్చారు.ఆయన నేను స్నేహితులము.నాకు ఇద్దరు ఆడపిల్లలు గ్రేస్ ప్రియజ్యోతి బి.ఎ.మూడవ సం॥.,మెర్సీ లత పదవ తరగతి.

మా నాన్న,అమ్మ ప్రభువునందు నిద్రించారు. 2006లో పెద్దపులిపాక- గ్రామములో అయిదు కుటుంబములవారు ప్రభువు నంగీకరించి ఆదివారం విజయవాడ గెత్సెమనే చర్చికి వస్తున్నారు.అయితే వేణుగోపాల్‌గారు నన్ను పెద్దపులిపాకలో చిన్నమందిరము ఏర్పాటుచేసి నడిపించడానికి అభిషేకించారు.ఇప్పుడు ఆ అయిదుగురు 25గురు అయ్యారు.

నేను పనిచేస్తున్న యూనివర్సిటీ సర్వీసులో ప్రభువు కృపను బట్టి ఉద్యోగాన్ని పొందిన ప్రప్రథమ దేవుని బిడ్డ సహో. పల్లె జాన్‌బెంజమెన్ గారు కాగా ప్రభువు కృపను బట్టి ఆ తరువాత ఉద్యోగాన్ని పొందిన దేవుని బిడ్డలు వరుసగా 1) సహో. నామాల బేబి విజయలక్ష్మి గారు 2) సహో. బొకినాల ఇశ్రాయేలు గారు 3) సహో. దోమతోటి శ్యాంసన్ రాజు గారు 4) సహో. అవనిగడ్డ కృపాసాగర్ గారు 5) సహో. చిటికెల సామ్యేలు గారు 6)సహో. దేవరపల్లి దేవసుందరబాబు గారు 7) సహో. పర్సా యెమీమా గారు 8) సహో.ప్రగడ లూర్దు కిశోర్ గారు 9) సహో. జిల్లెళ్ళ సుసన్నా రామర్స్ గారు 10) సహో. కొండెపాముల జ్యోతి గారు మరియు ఇంకొంతమంది సోదర, సోదరీలు ఉన్నారు. వీరంతా ఎంతో కఠినమైన వ్రాత పరిక్షలు వ్రాసి, సెలక్షన్ బోర్డు ఇంటర్యూలో పాల్గొని అధికార పూర్వకముగా ఉద్యోగములో ప్రవేశించారు.

ఈ దేవుని బిడ్డలందరూ ప్రభు ప్రార్ధన యందు మెండైన ఆశక్తి గలవారు. వారి వ్యక్తిగత భక్తిగల సాక్షి జీవితానికి నిదర్శనంగా 1987వ సంవత్సరములో సహో. శాంసన్ రాజుగారి ప్రోత్సాహంతో "యూనివర్సిటీ ప్రేయర్ సెల్" ను స్థాపించి ప్రతీ రోజూ లంచ్ అవర్‌లో ఒక చోట కూడుకొని ఏరోజుకారోజు విజ్ఞాపన ప్రార్ధనాంశములను తయారుచేసుకొని, కీర్తన పాడి, దేవుని పరిశుద్ధ వాక్యాన్ని చదువుకొని, ఆ దిన ప్రార్ధన అంశముల నిమిత్తమై ఒకరి తరువాత మరొకరు అందరూ ప్రార్ధన చేసిన తరువాతనే భోజనం చేస్తారు. ప్రతి దినం తప్పనిసరిగా ఉండే ప్రార్ధనా అంశమేమంటే.. "యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గారు మొదలుకొని చిట్టచివరి ఉద్యోగి వరకూ అందరూ ప్రభువు చేత ఆకర్షింపబడి, ఎప్పటికైనా ఆయనను అంగీకరించి, మారుమనస్సుపొంది, ఆయనిచ్చే ఉచిత రక్షణను పొంది, దేవుని బిడ్డలుగా జీవించాలని". నూటికి 98 మంది అన్యులైన సహోద్యోగుల మధ్య ఎన్నో సంవత్సరాలుగా వీరు చేయుచున్న ఈ విధమైన ప్రభు ప్రార్ధనను బట్టి దేవునికి స్తోత్రము.

యూనివర్సిటీలో దేవుని బిడ్డలైన ఉద్యోగు లందరిలోకి సహో. శ్యాంసన్‌రాజు గారు, ఇశ్రాయేలుగారు, దేవసుందరబాబు గారు మరియు లూర్ద్ కిశోర్ గారు అనే స్నేహితులు ప్రభు ప్రార్ధనయందే గాక ప్రభు సేవయందునూ, సమాజ సేవ యందునూ అత్యంత ప్రత్యేక ఆశక్తి గలవారై నందున ప్రభువు వారికి ఇచ్చిన నడిపింపు ద్వారా తమ సమయాన్ని, ధనాన్ని ప్రభు సేవ కొరకై, సమాజ సేవ కొరకై సంతోషంగా ఖర్చు చేయుచూ ముందుకు సాగిపోతున్నారు.

ఈ ప్రక్రియలో మేము వివిధ రైల్వే స్టేషన్లలోనూ, బస్‌స్టేషన్ లలోను, ఆసుపత్రులలోను, జైళ్ళలోను సువార్త కరపత్రికలను పంచటం వివిధ గ్రామాల్లో అన్యులకు మాత్రమే పరిశుద్ధ బైబిల్ గ్రంధాలను ఉచితముగా పంచటం, సుదూర కొండ ప్రాంతాలలో మెడికల్ క్యాంప్స్ నిర్వహించటం, ఆసుపత్రులలో రోగులకు పండ్లు పంచటం, వారి స్వస్థతకై ప్రార్ధనలు చేయటం, నెలకొక్కసారి ఉపవాస కూడికలు ఏర్పరచుకొని ఆత్మీయంగా బలపడటం, పేద పాస్టర్లకు ఆర్ధిక సహాయం అందించటం, పేదలైన బైబిలు పాఠశాల విద్యార్ధులను పోషించటం, ఆయా చదువుల్లో ఘన విజయాలు సాధించిన పేద క్రైస్తవ విద్యార్ధులను కనుగొని గోల్డ్ మెడల్స్, క్యాష్ ప్రైజ్‌ల ద్వారా సత్కరించటం, భక్తి గల పేద క్రైస్తవ విధవరాండ్రకు ఆర్ధిక సహాయం అందచేయటం, ప్రభు వాక్యపరిచర్యకై వివిధ సంఘాల దర్శించటం మొదలైన ప్రభువుకు బహు యిష్టమైన పనులు చేయటం మా యొక్క నిత్య ప్రయాసమైయున్నది.

మేమందరమూ ఎలాంటి అభ్యంతరకరమైన అలవాట్లకు లోబడని వారిగా ఉంటూ, ప్రభువు నామమునకు మహిమకరంగా మా ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించుకుంటూ వర్ధిల్లుచున్నాము.

(సమాప్తం)

## క్విజ్ సెప్టెంబరు నెల ప్రశ్న? 58

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**1.** **అదారు ఎన్నవనెల? ఆ నెల పదమూడవ దినమందు నిర్ణయింపబడిన పని ఏమిటి?**

**2.** **నా జనులమీదికి రాబోవు కీడును, నా వంశము యుక్క నాశనమును చూచి నేను ఏలాగు సహింగలనని ఎవరు ఎవరితో అనిరి?**

**3. అదారు యుక్క 14,15 దనముల ప్రత్యేకత ఏమి?**

**4. ఎవరు బంగారు పెద్దకిరీటమును ధరించుకొనుట ద్వారా యూదులకు క్షేమము కలిగెను?**

**5. పూర్వము అనగా.......?**

**(జవాబుల కొరకు ఎస్తేరు గ్రంథమును పరిశీలించండి.)**

**<u>ఆగష్టు నెల ప్రశ్నలకు జవాబులు :</u>**

**జవాబు:**

1. **యెరూషలేమునకు అధిపతులుగా వున్నవారు ఎందరు? వారెవరు?**

**జ. నెహెమ్యా గ్రంథములో 3:9 వ వచనంలో ఒక సగము భాగమునకు రెఫాయా - 12 వ వచనంలో ఒక సగమునకు షల్లూమును అధిపతులుగా చూపబడినది. కాబట్టి యెరూషలేమునకు అధిపతులు ఇద్దరు.**

**2.** **యెరుషలేమును బాగుచేసిన వారిలో బారూకు ప్రత్యేకత ఏమిటి?**

**జ. నెహెమ్యా 3:20 గోడ మలుపు నండి ఎల్యాషీబు ఇంటి ద్వారము వరకు ఉన్న మరియొక భాగమును.....ఆసక్తితో బాగుచేసెను.**

**జవాబులు వ్రాసిన వారు :**
**శ్రీమతి శ్రీమతి శారా అబ్రాహాము, కాకినాడ**
**శ్రీమతి సంపూర్ణ సాల్మన్‌రాజు, నర్సరావుపేట**
**శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ దానియేలు, నర్సరావుపేట**
**శ్రీమతి సుశీల రాజారావు,కొత్తగూడెం**

### ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| రెవ.బి.శాంసన్ | పీస్ సిటి,వెంగముక్కలపాలెం | 5000 |
| రెవ. వి. విజయ్ కుమార్ | బొబ్బిలి | 3000 |
| డా॥ ఇ.వి. వినయ్‌కుమార్ | హైదరాబాదు | 2500 |
| శ్రీమతి ఉమ | కేరళ | 2000 |
| బిషప్ డా॥యం.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 1300 |
| రెవ.డా॥కె.జోసఫ్ | ఒంగోలు | 1000 |
| డా॥ హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| పాస్టర్. ఇ. విజయ్ కుమార్ | హైదరాబాదు | 1000 |
| శ్రీ దేవసహాయం | గిద్దలూరు | 1000 |
| డా॥ నతానియేల్ ఫ్రెడరిక్ | చీరాల | 1000 |
| శ్రీమతి ఇందిరా విల్సన్ | నెల్లూరు | 1000 |
| శ్రీ యెడవల్లి ప్రసాదరావు | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి టి.ప్రశాంతకుమారి | వెంకటగిరి | 516 |
| అపోస్తలుడైన ఎబినేజర్ | హైదరాబాదు | 500 |
| శ్రీ సామ్యేలు | బెంగుళూరు | 500 |
| శ్రీ జాన్‌రబ్బీ | భీమునిపట్నం | 500 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీరాల | 500 |
| శ్రీ విజయబాబు | గుంటూరు | 500 |
| శ్రీ ప్రసాదరావు బి.ఇ. | నంద్యాల | 500 |
| రెవ. జి. అబ్రాహాము | నంద్యాల | 500 |
| శ్రీమతి నలందా రాజు | హైదరాబాదు | 500 |
| శ్రీమతి మణిఐజక్ | వనస్థలిపురం | 500 |
| రెవ.డేవిడ్‌నీలకాంత్ | నెల్లూరు | 500 |
| శ్రీమతి కె. మాధురి మరియన్ | ఒంగోలు | 500 |
| శ్రీ తులాబందు సుధాకర్ | చీరాల | 500 |
| రెవ.విక్రాంత్ | ఒంగోలు | 500 |
| డా॥ యం. సోనార్ బాబు | ఒంగోలు | 200 |
| శ్రీ మాన్యుల్ | విశాఖపట్నం | 200 |
| శ్రీ జంగాల ఆనంద్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి శ్యామ్ కుమారి | విజయనగరం | 200 |
| శ్రీ నర్సింగరావు | నర్సంపేట | 200 |
| శ్రీమతి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ అనిల్ కుమార్ | మదనపల్లి | 150 |
| శ్రీమతి కనికరమ్మ | కోలవెన్ను | 150 |
| రెవ. ఐజక్ | కాకినాడ | 150 |
| శ్రీమతి శారా అబ్రాహాము | కాకినాడ | 150 |

పెద్ద కథ

1

# విశ్వాసంలో మరో మెట్టు




తేది 17-08-2009 ఉదయం ఒంగోలులోని క్లౌపేట, కృపాదానంవీధిలోని ప్రభువుసంఘ ఆవరణలో జరిగిన హన్నాకృప 10వ వార్షికోత్సవ సదస్సులో డా॥ వై.యస్. పురుషోత్తమరెడ్డిగారి ప్రార్థనతో **"విశ్వాసంలో ఓ మెట్టు"** పుస్తకం విడుదల చేయబడినది. కావున పాఠకులు గమనించమనవి.

పుస్తకం పేరు:- విశ్వాసంలో ఓ మెట్టు

రచయిత :- కొడవటికంటి

వెల :- 60/-

---

1962లో ప్రభువును అంగీకరించి దేదీప్యమానంగా వెలుగుతూ -అనేకులను వెలిగిస్తున్న దీపం -సామ్యేలు. నూనె కరువై చిన్నచిన్నగా వెలుగు తగ్గుతూ -పూర్తిగా ఆరిపోయిన స్థితిలోనికి వచ్చి. తర్వాత -తానెరిగిన యేసుప్రభువును మర్చిపోయాడు.

విశ్వాసంతో 16మందిని అనాదులను పోషంచిన సామ్యేలు తన కుటుంబపోషణకై అత్యల్పమైన సాంఘిక జీవితము-మానసిక జీవితము కలిగిన -అన్ని రకముల దుర్గుణములు -దురలవాట్లు కలిగిన గవర్నమెంటు అధికారులవద్ద పని చేశాడు.తను కూడా దాదాపు అదేస్థితి కలిగిన జీవితంలోనికి నడిపింపబడినాడు.

అయితే ఇంటి వద్ద సెమినరీ చేసి ముగించిన సామ్యేలు తను ఎన్నటికి బైబిలు పట్టుకొని ప్రసంగాలు చేస్తాడని అనుకోలేదు.తన కుమారులు దేవుని సేవలోకి వచ్చారు.ఇద్దరు కుమార్తెలు కూడా ప్రభువు సేవలో ఉన్నారు. ఇది చాలు ఈ జన్మకి అనుకొనేవాడు.దేవుడు పుస్తకాలు వ్రాయించాడు.ప్రింటు చేయించాడు.కాని జీవనోపాధి ఏమిటో కనీసం సూచన ప్రాయముగానయినా తెలుపలేదు.పుస్తకాలు వ్రాసి, అమ్మి జీవనము సాగించడం అసాధ్యము.తన తమ్ముడు జోసఫ్ భోజనమునకు సహాయపడినా అది కలకాలం సాగేది కాదుకదా!

ముప్పయి సంవత్సరాలక్రితం అమెరికాలో ఓ వృద్ధురాలికి సామ్యేలును కలలో చూపించి సహాయం చేయించిన ప్రభువు -పది సంవత్సరాల క్రితం అమెరికాలోని అతి పేదరాలైన వృద్ధ దంపతులతో మీ దశమ భాగము సామ్యేలుకు పంపండి-అని స్పష్టమైన స్వరముతో మాట్లాడిన ప్రభువు ఇప్పటికిని మారని దేవుడని గ్రహించలేదు.కొద్దిపాటి ఫ్యామిలీ పెన్షన్ మాత్రమే స్థిరమైన నెలాదాయము.

తన ద్వారా యేసుప్రభువును హత్తుకొనిన ఓదరేవు కోటేశ్వరరావు కుటుంబము ఇప్పుడు నరసారావుపేటలో జీవిస్తున్నారు.కోటేశ్వరరావుకు మరలా రైల్వేలో ఉద్యోగము వచ్చింది.ఓ రోజు ఒంగోలులో సామ్యేలు వద్దకు వచ్చాడు.

సామ్యేలు ఓ రేకుల షెడ్డులాంటి ఇంట్లో నివసిస్తున్నాడు. ఓ పాత ఇనుప టేబుల్,ఓ కుర్చీ–దాని నిండా పుస్తకాలు. సామ్యేలు వ్రాస్తున్న నాల్గవ పుస్తకము –అపోస్తలుడు–ఇవన్నీ చూసి –నీకు ఒక ఆఫీసు ఉండాలిరా!అన్నాడు.ఎక్కడ నుంచి తెస్తాము ఆఫీసుని అన్నాడు సామ్యేలు.

ఆఫీసు మన దగ్గరకు రాదు –మనమే ఆఫీసు దగ్గరకు వెళ్ళాలి –మాట్లాడుతూ –పూర్వం సామ్యేలు తండ్రి కృపాదానంగారు ఉపయోగించిన ఆఫీసు గదికి వచ్చారు. సామ్యేలు నివసిస్తున్న ఇంటికి ఎదురుగా నిర్మించబడిన పెద్ద చర్చిలో దక్షిణం వైపున ఉన్న పంచలోని పెద్దగది. అయితే ఇప్పుడు ఉన్నస్థితిని చూస్తే నివాస యోగ్యమైనదిగా కనిపించలేదు. ఒకప్పుడు ఈ ఆఫీసు ఎదురుగా అయిదుగురు గుమస్తాలతో –నిత్యం కృపాదానం గారిని సహాయం అడుగగోరి వచ్చే జనులతో కళకళ లాడుచుండేది. ఇప్పుడు గదికి ఎదురుగా ఉండే పంచ పైకప్పు కొంత కూలిపోయివున్నది. గదిగోడల రంగులు రకరకాల ఆకారాలతో వెలసిపోయాయి. కరెంటు లేదు. కిటికీలు వంగి పోయియాయి. ఆఫీసునందు గోడలమీద సామ్యేలు పూర్వం వ్రాయించిన దేవుని వాక్యములు–"నీ పనుల భారము యెహోవా మీదనుంచుము అప్పుడు నీ ఉద్దేశములు సఫలమగును". అని ఒక ప్రక్కన –రెండవ ప్రక్కన" చేయుటకు నీ చేతికి వచ్చిన ఏ పనియైనను నీ శక్తిలోపము లేకుండ చేయుము "–అనే2 వాక్యాలు మాసిపోయాయి . సామ్యేలుకు కండ్లవెంబడి నీరు వచ్చింది.

ఒకవేళ ఇప్పుడు ఇక్కడ ఆఫీసు ప్రారంభించినా పూర్వ కాలపు వైభవం తీసికొనిరాగలడా? అది ఒక కలలాగా అనిపించింది. ఆ పూట సామ్యేలు దగ్గర గడిపిన కోటేశ్వర రావు నర్సారావుపేట వెళ్ళిపోయాడు. సామ్యేలు మరలా ఒంటరివాడయ్యాడు. మరునాడు ఆ గది అంతా శుభ్రపరచి ,కడిగి ఒక కుర్చీ తీసికొనివచ్చి వేసుకొని చదవాలని పుస్తకం తెరిచాడు. కాని తన తండ్రి ఆ గదిలో కూర్చుని ఉన్నట్లుగా అనిపించింది. ఆ గదిలో ఓ మూల పాత బీరువా –అందులో ఇంకా కొన్ని పాత పుస్తకాలు. వాటిని తీసుకొని బాగుచేశాడు. రంగు తెచ్చి గోడలకు వేశాడు. కరెంటు కనక్షన్ వచ్చింది.

ప్రతిరోజు ఉదయం అయిదు గంటలకు చర్చిలో హాజరు కాగలిగిన పాతికమంది హాస్టల్ పిల్లలను చుట్టూ కూర్చుండబట్టుకొని చిన్న ప్రార్థన చేస్తున్నాడు –తమ్ముడు జోసఫ్. ఉదయాన్నే ప్రతిరోజు మైకు పెట్టి ఆరాధన జరిగిస్తే బాగుంటుందని తమ్ముడికి సలహా ఇచ్చాడు సామ్యేలు. ఆ మరునాటునుండి ఉదయం 5గం॥కు కొందరు ఉదయ ప్రార్థనకు రావటం మొదలు పెట్టారు. సామ్యేలు ప్రతి ఉదయం ప్రార్థనకు తప్పక వెళ్ళేవాడు.

ఓ రోజు ఉదయం ప్రార్థనలో కూర్చున్నాడు. పాటలు అయిపోయిన తర్వాత వాక్యము చెప్పటానికి ఎవరూ లేరు. తమ్ముడు జోసఫ్ ఏదో ఊరువెళ్ళాడు. తమ్ముని భార్య రేచల్ సామ్యేలు వైపుచూస్తూ మైకులో ఈరోజు వాక్యమును మా బావగారు సామ్యేలు చెపుతారు అని చెప్పింది. సామ్యేలు నిర్ఘాంతపోయాడు. అందరు వెనుకకు తిరిగి సామ్యేలు వైపు చూడసాగారు.

సామ్యేలు లేచి ముందుకు నడచి మైకు దగ్గర నిలుచుండి బైబిలు తెరిచాడు. 1సమూయేలు గ్రంథము 17వ అధ్యాయము 33వ వచనముము వైపు అతని కండ్లు నిలిచాయి. సౌలు –ఈ ఫిలిష్తీయుని ఎదుర్కొని వానితో పోట్లాడుటకు నీకు బలము చాలదు–నీవు బాలుడవు. వాడు బాల్యమునుండి విధ్యాభ్యాసము చేసినవాడని దావీదుతో అనెను–అనే మాట చదివి,తన ఎదురుగా కూర్చుండియున్న హాస్టల్ పిల్లలను చూస్తూ అరగంట వాక్యము చెప్పి ఇంటికి వచ్చాడు. ఆ మరునాడు కూడా అదే అధ్యాయము కొనసాగించాడు. ఈ విధంగా మొదలైన బైబిలు వాక్యము మూడు సంవత్సరాలవరకు కొనసాగింది. తన చర్చిలోనే తను వాక్యము చెప్పనారంభించారు. అయినా తన రహస్య అలవాట్లలో ఏమీ మార్పురాలేదు. ఇప్పుడు చిన్నపిల్లలకు ఉదయకాలము వాక్యపరిచర్య మొదలయింది. అయితే ఓ నెలగడిచేటప్పటికి చర్చికి దగ్గరలో నివసించే క్రైస్తవులు కొందరు తమ కుటుంబములతో సహా ఉదయం కాలములో సామ్యేలు చెప్పే వర్తమానము వినటానికి రాసాగారు. బజారులో కనిపించిన కొందరు క్రైస్తవ సహోదరులు ఇండ్లలో ఉండి ఉదయ కాలవర్తమానము వినిన వారు వాక్యము విషయమై సామ్యేలును అభినందించ ప్రారంభించారు.

(సశేషం)

సాక్ష్యము

# సహో॥ పాల్ గోవిందరెడ్డి

రాయచోటి

ప్రభువు "అన్య జనుల యెదుట నానామము భరించుటకు ఇతడు నేనేర్పరచుకొనిన సాధనమునై యున్నాడు. అపొ.కా. 9:15.

**బాల్యము - విద్యాభ్యాసము- ఉద్యోగము.**

కడపజిల్లా రాయచోటి మండలానికి చెందిన "చెన్నముక్కపల్లె" అను గ్రామములో 1914సం॥ లో జన్మించెను. తండ్రి గంగిరెడ్డిగారు. గోవిందరెడ్డిగారి చిన్నతనమందే తల్లి చనిపోవుట వలన బాల్యము నుండి కూడా శ్రమల ద్వారా వెళ్ళవలసి వచ్చెను. గంగిరెడ్డిగారే చిన్ననాటి నుండి ఆలనాపాలనా చూచుకొనవలసి వచ్చెను. చదువులో దిట్ట. పైచదువులు చదువుటకు అవకాశము లేక ఉపాధ్యాయ వృత్తిలో తర్ఫీదు పొంది కడపజిల్లా, వీరబల్లి మండలములోనున్న "గడికోట" అను ఊరిలో మొదట ఉపాధ్యాయునిగా పనిజేసెను. పిల్లలను విద్యలోనే గాక శరీర వ్యాయామ విద్యలో గూడ తర్ఫీదునిచ్చి వారిని ఆరోగ్య వంతులుగా తీర్చిదిద్దేవాడు. గోవిందరెడ్డిగారు స్వతహాగా ఆరోగ్యవంతుడే గాక ఉదయాన్నే సాము గండీలను అభ్యాసము జేస్తూ ప్రతి దినము ఉదయాన రెండువేల (2000) బస్కీలు (గుంజిళ్ళు వంటివి) తీసేవాడనని చెప్పేవాడు. ఆజానుభాహుడు. గ్రామప్రజలకు రాజకీయా లను గూర్చి, దేశపరిస్థితులను గూర్చి రాత్రులయందు బోధించి వారిని చైతన్యవంతులనుగా జేయుచుండెను. బాండ్లు వ్రాయించి ఇచ్చుట, పిల్లల వివాహములకు పెండ్లి పత్రికలు రాసి వారికి సహాయము చేయుట ద్వారా ఆ గ్రామములోని వారికందరికి ప్రముఖుడై యుండెను. సలహాల కొరకు అందరు ఆశ్రయించుచుండిరి.

**మిషనరి పరిచయము - రక్షణ - వివాహము.**

పేరు పెట్టి నిన్ను పిలిచి యున్నాను. నీవు నా సొత్తు. యెష 43:1. నేనతనికి తండ్రినై యుందును, అతడు నాకు కుమారుడై యుండును. 2సమూ 7:14.

గోవిందరెడ్డిగారు గడికోటలో ఉద్యోగము జేసే సందర్భములో అడాల్ఫ్ రెవ॥ రుంపస్ అను ఒక మిషనరి, యేసుప్రభువు ప్రేరేపణ ద్వారా పురికొల్పబడి స్విట్జర్లాండు నుండి సేవ జేయుటకు ఇండియాకు రావడము జరిగినది. ఆ దైవజనుడు కడపలో లండన్‌మిషను కేంద్రముగా జేసికొని సువార్త సేవ జేస్తూ ఒక సందర్భములో గోవిందరెడ్డిగారు ఉద్యోగము జేయుచున్న గడికోటకు రావడము జరిగినది. వారి దేశరాజకీయ పరిస్థితులు, వ్యవసాయము, నాగరికతను గురించి మాట్లాడవలసిన ఆ సమావేశములో రుంపస్ దొరగారు వారి దేశ సంస్కృతిని గురించి మాట్లాడుతూ యంత్రముల వాడకము ద్వారా వ్యవసాయముజేస్తారని, సమృద్ధి గల దేశమనియు క్రైస్తవులకు వారి ఉనికిపట్టని చెపుతూ యేసుక్రీస్తు లేకుండా ఏ దేశము కూడా సంపూర్ణతకా నేరదని ప్రభువును గూర్చి ప్రకటించడము జరిగింది. యేసుక్రీస్తు ప్రస్తావన వచ్చినపుడు గోవిందరెడ్డిగారు అడ్డుతగిలి - రుంపస్‌గారితో మీ దేశరాజకీయ పరిస్థితులు, వ్యవసాయ పద్ధతులను గూర్చియే మాట్లాడమంటిని మీ యేసుప్రభువును చెప్పమనలేదు. మాకు 33కోట్ల దేవతలున్నారు. యేసుక్రీస్తుతో మాకెంతమాత్రము అవసరము లేదని ఎదిరించెను. ఇరువురి మధ్య చాలా సేపు తర్కవితర్కము జరిగిన పిమ్మట ఆఖరున మిషనరి, గోవిందరెడ్డిగారితో పాపాత్ముడైన మానవుని కొరకు ప్రాణము పెట్టి, సమాధిని జయించి, మూడవదినాన లేచిన మహాను భావుడెవరైనా ఉంటే మీ గ్రంధాలలో చూపమని అడిగినప్పుడు గోవిందరెడ్డిగారు ఉత్తరమియ్యలేక పోయిరి. ఇదే అదననుకొని రెవ.రుంపస్‌గారు యేసుప్రభువును గూర్చి మరింత స్పష్టముగా వివరించి ఒక మంచి బైబిలును కానుకగా ఇచ్చి శ్రద్ధగా దానిని పఠించినట్లయితే ప్రభువు మాట్లాడగలడని చెప్పి వెళ్లిపోవడము జరిగినది.

నిజదేవుడెవరో తెలిసికొనగోరిన గోవిందరెడ్డిగారు ఆ రాత్రిలోనే దీపము వెలుతురులో బైబులు తెరచి చదవనారంభించెను. చదువుతున్నకొలది ఆయనలో ఏదో నూతనశక్తి ప్రవేశించినట్లుంది, తన్మయత్వంతో నింపబడసాగెను. ముందెన్నడూలేని సంతోషము,

సమాధానముతో నింపబడి ప్రభువును స్తుతింపసాగెను. ప్రభువు ఏర్పాటులోనున్న గోవిందరెడ్డిగారిని దేవుడు ఆ రాత్రి అద్భుత రీతిలో రక్షించెను. ప్రభువు ఆయన జీవితములో జేసిన అద్భుతకార్యమును చూచిన ఆ గ్రామస్థులు ఆశ్చర్యచకితులైరి.

**ప్రభువు నామమున గడికోటలో దయ్యమును వెళ్ళగొట్టుట** నమ్మిన ఈ సూచకక్రియలు కనబడును. ఏమనగా నా నామమున దయ్యములను వెళ్ళగొట్టుదురు. మార్కు 16:17.

గడికోట గ్రామములో దయ్యముల చేత వేదింప బడు స్త్రీ ఆ గ్రామములోని వారందరిని కలవర పెట్టుచు, నెమ్మది లేకుండ జేయుచుండెను. పెద్దలను రాళ్ళతో కొట్టి తరుముట, పిల్లలను ఎత్తుకొని పారిపోయి ఏదో ఒక చోట విడిచివచ్చుట ఈలాగు వారిని భయభ్రాంతులను జేయు చుండెను. ప్రభువు వాక్యమును సంపూర్ణముగా నమ్మి విశ్వాసముంచిన గోవిందరెడ్డిగారు ఆ స్త్రీ కొరకు ప్రార్థించి "దెయ్యమా ఆ స్త్రీని విడిచి వెళ్ళమని యేసునామమున ఆజ్ఞాపించుచున్నాననగానే ఆ స్త్రీ మిక్కిలి వేగముతో పరుగెత్తి సమీపములోనున్న ఒక తాటిచెట్టు కింద కూలబడుట, ఆమెని విడిచిన దయ్యము తాటిచెట్టులో ప్రవేశించి తాటిచెట్టును గడగడలాడించుట ప్రజలు చూచిరి. అంతేగాకుండా ఆ స్త్రీ స్వస్థతపొంది అందరితో మాట్లాడుట చూచిన ఆగ్రామములోని రామరాజు మొ॥వారు ప్రభువును సంతోషముగా చేర్చుకొనిరి. అప్పటికింకా గోవిందరెడ్డిగారికి వివాహముకాలేదు. ఆయనకున్న సేవా పిలుపును బట్టి గడికోటలోని ఉద్యోగమును విడిచిపెట్టి ప్రభువును వెంబడించుటకు తీర్మానించుకొని మిషనరి రుంపస్‌గారిని కలిసికొనెను. (అప్పటికింక దైవజనుడు భక్తసింగ్ గారు ఇటు వైపు రాలేదు). రుంపస్‌గారు గోవిందరెడ్డిగారిని చేర్చుకొని తనకు ప్రియమయిన వారిలో ఒకనిగా చేసికొని యేసును ఎరుగని అన్యజనులకు సువార్త ప్రకటించుటకై ప్రత్యేకించెను. పులివెందులలో నూతనంగా ప్రభువును నమ్మి రక్షింపబడిన గంగిరెడ్డిగారు కూడా కలియుట ద్వారా కడపజిల్లాలోనే కాకుండా అనేక ప్రాంతాలలో అన్యులు ప్రభువునెరుగుటకు అవకాశము ఏర్పడెను.

గోవిందరెడ్డిగారు వివాహము కొరకు చాలా కాలము కనిపెట్టవలసి వచ్చెను. 19వ శతాబ్దపు ఆరంభములో క్రైస్తవులను హీనంగా చూచేవారు. క్రైస్తవులకు పెండ్లిండ్లకు పిల్లలను కూడ ఇచ్చేవారుగారు. గోవిందరెడ్డిగారి విషయములో గూడ ఈ సమస్య ఎదురయ్యింది. ఎంతో కాలము కనిపెట్టి ప్రార్థించవలసి వచ్చెను. చివరకు ఆయన బంధువులలో ఒకాయన తన కుమార్తె నిచ్చుటకు ముందుకు వచ్చెను. కనీసము ఇద్దరు పెద్దలను వివాహానికి పిలుచుకో గలిగితే వధువునిచ్చి వివహము చెయ్యగలనని మాట ఇచ్చుట ద్వారా మిషనరీలు రుంపస్, ఫాక్స్ దొరగారి ఆధర్యములో జయంతమ్మగారిని వివాహము చేసుకొనిరి. క్రైస్తవుడగుటయే గాక, క్రైస్తవ ఆచార ప్రకారము వివాహము జేసుకొనుట ద్వారా తన కుమారుడు చెడిపోయినాడని తండ్రి గంగిరెడ్డి గారు వివాహములో ఉండుటకిష్టపడక ఇల్లు విడచి వెళ్ళి పోవుట జరిగింది. కొన్ని సంవత్సరాల తర్వాత కుమారుడు ప్రభువును గూర్చి చెప్పి, ఒప్పించి బాప్తిస్మమియ్యగా ప్రభువులో నిద్రించినాడు. బయట పరిచర్యలో గూడ తోటి సహోదరుల ద్వారా అవమానముల గుండా వెళ్ళవలసి వచ్చెను. ప్రభువును రక్షకునిగా అంగీకరించి సేవ చేయుటకు తీర్మానించుకొని మిషనరీతో కలసి పనిచేయు సందర్భములో అంతకుముందు నుండి దొరగారితో పనిచేయువారు గోవిందరెడ్డిగారితో – నీవు గూడ మా కూటికి వచ్చినావా? అని అవమానించిరి. ఇలాంటి అనేక అనుభవాలు నమ్మిన వారి ద్వారానే గాక బయటి వారి ద్వారా కూడ ఎదుర్కొన వలసి వచ్చెను. కులము పోగొట్టుకొని చెడిపోయినాడని బావికి నీళ్లకు రానియ్యకుండా వెలివేసిరి. సొంత అక్కగారే ఇంటిలోనికి చేర్చుకొనుటకు ఇష్టపడక పశువుల కొట్టములో అన్నము పెట్టి పంపివేసెను. వీటన్నిటిని ప్రభువు కొరకు సంతోషముతో సహించి, స్థిరమనస్సుతో ప్రభువును వెంబడించుట జరిగింది.

**దైవజనుడు సహో. భక్తసింగ్‌గారితో పరిచయము, పరిచర్య, ఆత్మల రక్షణ:** మిషనరి రుంపస్‌గారితో కలిసి సేవజేసే దినాలలో ఒక దినము దైవదాసుడు అపోస్తలుడైన భక్తసింగ్‌గారిని కలిసికోవడం జరిగింది. అంతకుముందే భక్తసింగ్‌గారి సేవపరిచర్య విధానము, క్రమమును గూర్చి

విన్న గోవిందరెడ్డిగారు సహో.భక్తసింగ్‌గారితో సేవ జేయుటకు తీర్మానించుకొనెను. ఇట్టి సాక్ష్యము గలిగినవారు ప్రభువు కొరకు ప్రయాసపడేవారు అవసరమని గుర్తెరిగిన భక్తసింగ్‌గారు సహవాసము, మరియు తర్ఫీదు కొరకు హైదరాబాదులోని అప్పుడున్న ఏలీముకు ఆహ్వానించినాడు. అక్కడియ్యబడిన కఠినమయిన తర్ఫీదు తర్వాత ఆయన సేవలో ఎంతో ఉపయోగపడినట్లు ఆయన చెపుతుండేవారు.

మచ్చుకి కొన్ని: ఎంత వాక్యము బోధించే నిపుణుడైనప్పటికి వారి పనులు వారే చేసుకోవాలి. ఇతరుల సహాయాన్ని తీసుకోగూడదు. ఏలీము పెద్ద కాంపౌండు కాబట్టి లోపలి భాగాన్నంతటిని శుభ్రంగా ఉంచుకోవాలి. మొలిచిన గడ్డి, పిచ్చిమొక్కలను తొలగించాలి. మరుగుదొడ్లు ఎవరంతట వారే శుభ్రపరచుకోవాలి. ఎవరినీ ఏమీ అడగకూడదు. ఇది తెలియని గోవిందరెడ్డిగారు ఏలీముకు వచ్చిన మరుదినము ప్రక్కనున్న సహోదరుని తలకు పెట్టుకొనుటకు కొంత నూనె ఇవ్వమని అడుగగా ప్రభువు నడుగు ఇస్తాడని చెప్పెనట. వారి విశ్వాసము అభివృద్ధి పరచబడుటకు ఇట్టి క్రమములో వారు సిద్ధపరచబడుట ద్వారా ఆ దినాలలో పిలువబడినవారు ఎంతో మాదిరి కరమైన సేవ చేయగలిగిరని అప్పుడప్పుడు చెపుతుండేవారు.

ఏలీము నుండి సేవకునిగా కడపకు వచ్చి, టైటస్‌గారి కాలములో పంపబడెను. అక్కడ నుండి మదనపల్లె, మదనపల్లె నుండి రాయచోటికి పంపబడినారు. అప్పటికి రాయచోటిలో మందిరము లేదు. ఒక చిన్నగది అద్దెకు తీసుకొని రాయచోటి బస్టాండు సమీపములో సేవనారంభించెను. బహు కొద్దిమంది మాత్రము దాదాపు 3, 4 కుటుంబాలు కూడుకొనుచుండిరి. అక్కడ నుండి బోస్‌నగర్‌లో ఉండిన సహోదరుడు దేవదానం డేవిడ్ (తబలా దానం) గారితో కలిసి ఆయనఇంటిలో "బేతస్థ" మందిరములో కొంతకాలము సేవ జేసిరి. సహో॥ దేవదానం డేవిడ్ మరియు సహోదరి ఫ్లారెన్స్ డేవిడ్‌గారు సేవలో సహకరించగా దాదాపు 60 మందితో సమాజము ఏర్పడెను.

ప్రత్యేకంగా మందిరముంటే బాగుండునను ఉద్దేశముతో ప్రార్థించగా రాయచోటి బేతేల్ కాలనిలో 25 సెంట్లు గల భూమిని కొనుటకు ప్రభువు సహాయము చేసెను. 1978 డిసెంబరు 31న ఒక చిన్న పెంకుటిల్లుతో అక్కడ పని ఆరంభమాయెను. పరిచర్య విస్తరించి మందిరము చాలకపోవుట ద్వారా ప్రస్తుతమందున్న పెద్ద మందిరము సహో. పాల్ గోవిందరెడ్డిగారి ఆధ్వర్యములో దైవజనుడైన సహో. భక్తసింగ్ గారి ద్వారా 1986 మార్చి 3వ తేది 'మిస్పా' ప్రార్థనా మందిరముగా ప్రతిష్ఠింపబడింది. మొక్కవోని విశ్వాసముతో ఆత్మల రక్షణార్థమై పట్టువదలక జేసిన పరిచర్య, మరియు సాక్ష్యాన్ని బట్టి అనేకులు ప్రభువును విశ్వసించిరి. ఆయన ప్రయాస ద్వారా విగ్రహారాధన చేసే బంధువులు అనేకులు ప్రభువును నమ్మిరి. అంతేగాకుండా ప్రభువు కొరకై ధైర్యంగా నిలబడి ప్రభువు సేవలో సంఘ పెద్దలుగా సంఘ విస్తరణ కొరకు ప్రయాస పడుతున్నారు.

కమారులు వరుసక్రమములో, విజయ కుమార్ రెడ్డి, సాలమన్ రెడ్డి, డేవిడ్‌రెడ్డి, ఏలియా రెడ్డి, రాజారెడ్డి, మనోహర రెడ్డి, పాల్ రెడ్డి, జోసఫ్ రెడ్డి అందరూ రక్షింపబడి 'మిస్పా' లో మూలకంబములుగా ఉన్నారు. వీరిలో సాలమన్ రెడ్డి – ఖమ్మంలో (ఎల్లద్దయి) దైవసేవకుడుగా ఉండగా, ఏలియా రెడ్డి కోర్బాలో (చత్తీస్‌గడ్) సంఘ నిర్మాణకుడుగా, చుట్టుప్రక్కల సంఘాలకు (బిలాయ్, డోంగర్‌గడ్ మున్నగునవి) సహాయకరంగా ఉండి అన్ని విషయాలలో సహకరిస్తున్నాడు. సహో॥ డేవిడ్ రెడ్డి తో బాటు రాజారెడ్డి, మనోహర రెడ్డి, పాల్ రెడ్డి, జోసఫ్ రెడ్డి గారు 'మిస్పా'లో పెద్దలుగావుండి పరిచర్యలో సహకారులుగా ఉన్నారు.

**<u>ఆఖరి ఘట్టము మంచి పోరాటము – పరుగు కడముట్టించుట</u>** 2వ తిమోతి 4:7

వృద్ధాప్యము ముంచుకురాగా చివరి దినాలలో చెక్కెర వ్యాధి ఇబ్బంది పెట్టసాగెను. ఆయన అనారోగ్యమును లెక్కచెయ్యకుండా చివరిక్షణము వరకు సేవలో ప్రయాస పడినారు. అది జనవరి 3వ తేది 1991వ సంవత్సరము ప్రత్యేక కూడిక నిమిత్తము ఇంటి నుండి బయలుదేరుటకు ఆయత్తపడుచుండగా ప్రభువు పిలుపు మేరకు చిరా గృహములో ప్రవేశించెను.

(ఈ సాక్ష్యము పులివెందులలోని శ్రీరాజారెడ్డి మెమోరియల్ హాస్పటల్ మేనేజర్ గారైన సామ్యేల్‌జాన్‌గారి పట్టుదల శ్రమవలన ప్రచురమైనది.)

# మన శాపములను గుర్తించి విడుదల పొందుట ఎలా?

శ్రీమతి బి. విమలారెడ్డి, హైదరాబాద్

"నా జనులు జ్ఞానములేని వారై నశించుచున్నారు" అని మన దేవుడు మనగురించి బాధపడకుండు నిమిత్తము మనమంతా పరిశుద్ధాత్మసాయంతో జ్ఞానము సంపాదించు కొనుటకు ప్రయత్నము చేద్దాము.

మన జీవితాల్లో మనము ఎదుర్కొను ప్రతి సమస్యకు సమాధానం ప్రార్థన ద్వారా మనకు దొరుకు తుంది. కొన్నిసార్లు ఎంత ప్రార్థనచేస్తున్నా మనసమస్య పరిష్కారము అవదు. మనకు రావాల్సిన ఆశీర్వాదాలు ఎందుకు రావడములేదు? సాతాను ఏవిదంగా అడ్డుపడు తున్నాడు అనే విషయాలు మనము తెలుసుకోవాలి. మన ఆశీర్వాదాలకు, మనకు మధ్య పాపమనే అడ్డుగోడ ఉంటుంది, అది తొలగించుకున్నప్పుడే దేవుడు మన మీద ఆశీర్వాదాలు కుమ్మరిస్తాడు అని మనకు తెలుసు. " ఆజ్ఞాతి క్రమము పాపము" అని కూడా మనకు తెలుసు.మనము దేవుని మార్గములో నడుస్తూ ఏపాపమూ చేయకుండా ఉన్నప్పుడుకూడా మన సమస్యలు తొలగిపోకుండా ఉన్నప్పుడు మనమీద ఏదో శాపము ఉందని తెలుసుకోవాలి. ఈ శాపాలు మనప్రమేయం లేకుండానే మనమీదకు ఏవిధంగా వస్తాయనే విషయాలు ధ్యానించుకుందాము. ఈ శాపాల నుండి మనకు విడుదల ఏవిధంగా వస్తుందనే విషయము కూడా తెలిసికుందాము.

**1.తండ్రుల పాపము కుమారుల మీదకు వచ్చుట:-** నిర్గమకాండము 34:7లో "మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదికిని రప్పించును"అని యెహోవా దేవుడు చెప్తున్నాడు. మనలో చాలా మంది ఈ విధమైన శాపాన్ని మోస్తున్నారు.సంఖ్యాకాండము 14:18 లోనూ, ద్వితియోపదేశకాండము 5:9,10 లోనూ ఈ విషయము వ్రాయబడి ఉంది. దోషములతోబాటు ఆశీర్వాదాలు కూడా వస్తాయనుకోండి. అబ్రాహాము యొక్క ఆశీర్వాదాలతోపాటు ఆయన దోషాలు కూడా కుమారుడైన ఇస్సాకుకు వచ్చాయి. మనకు అబ్రాహాము జీవితంలో కనపడే లోపాలు లేక శాపాలు రెండు-1. చాలాకాలం వరకు అతని భార్య శారా గర్భము మూయబడివుండుట, 2. తన భార్యను కోల్పోతానేమోనన్న భయం. ఆ భయంవల్లనే 2సార్లు తన భార్య విషయమై అబద్ధం చెప్పాడు. ఈ రెండు సందర్భాలు అబ్రాహాము కుమారుడైన ఇస్సాకు జీవితంలో పునరావృత మైనాయి. వారికి ఈ శాపాలు ఏ విధంగా తొలగించు కోవాలో తెలియలేదు. ఈశాపాలనుండి విడుదల పొంద కుంటే మనపిల్లలకు కూడా వస్తాయన్న విషయం గుర్తుంచుకొని యేసు ప్రభువు నామమున ప్రార్థించి ఆ శాపమనే పర్వతాన్ని సముద్రంలో పడవేయాలి. యేసు నామములో ఉన్నశక్తిని,అధికారాన్ని మనము సిలువ ద్వారా పొందివున్నాము కనుక ఆశక్తిని ఉపయోగించి ఆపర్వతాన్ని తొలగిపొమ్మని ఆజ్ఞాపించాలి." అపవాదిని ఎదిరించుడి, అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును" అనే వాగ్దానము మనకు ఉంది కాబట్టి ధైర్యంగా ఎదుర్కోవాలి. పౌలు ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక2:12 లో " మీ సొంత రక్షణను కొనసాగించుకొనుడి" అని చెప్తున్నాడు. మనము దేవుని వాక్యము ధ్యానించుట ద్వారా,వాక్యము వినుట ద్వారా ఈ రక్షణ పొందుకోవచ్చును.

ఒక సాధారణ ఉదాహరణ మీకు వివరిస్తాను : పేదరికము ఒక శాపము. వాక్యము ద్వారా మనకు తెలిసిన సత్యమేమంటే దశమభాగము ఇవ్వకపోవుట చేతనూ, పేదలకు ఇవ్వకపోవుటవల్లనూ దరిద్రము వస్తుందని సామెతలు 17:5లో " బీదలను వెక్కిరించువాడు వారి సృష్టికర్తను నిందించువాడు" అనియు. మలాకి 3:8లో "పదియవ భాగమును ప్రతిష్ఠితార్పణలను ఇయ్యక దొంగిలితిరి" అనియు వ్రాయబడివుంది. ద్వితి 28:2 ప్రకారము యెహోవా మాట వింటేనే దీవెనలు మనమీదకు వస్తాయనియు, సామెతలు 28:9 ప్రకారము దేవుని ఆజ్ఞ విననివాని ప్రార్థన దేవునికి హేయము అని వ్రాయబడివుంది. ఈ నాలుగు వాక్యాలు చదివినప్పుడు మనకు అర్థమైన విషయమేమంటే దేవుడు మనకిచ్చిన <u>బైబిలును</u> <u>గైడ్</u>లాగా పెట్టుకొని ముందుకు సాగినప్పుడు

మనకు దేవుని ఆశీర్వాదాలు వస్తాయి. శాపాలు విరుగగొట్టే శక్తి వస్తుంది.

**2. మనంతట మనమే పొందుకొనే శాపాలు:-**

నిరాశతోకూడిన మాటలు మనకు శాపాలుగా మారిపోతాయి. ఏదైనా జబ్బు వచ్చినప్పుడు కొంతమంది నిరాశతో నాకింక బాగుకాదులే అనడం, స్వంత ఇంటి కోసం ప్రయత్నము చేసి ఫలితము కానరాక – నాకు సొంత గృహప్రాప్తము లేదులే అనడమూ వింటుంటాము. " జీవన్మరణాలు నాలుక వశం" అనే బైబిలు వాక్యము ప్రకారము ఆ మాటలే శాపాలుగా మారుతాయి.యేసు ప్రభువు మనకు సమృద్ధిని ఇవ్వడానికి వచ్చాడన్న సత్యాన్ని గుర్తుంచుకొని యేసు నామమున మనకు కావలసినవన్నీ పొందుకొని ఆ శాపాన్ని విరుగగొట్టాలి.మన రక్షణ కోసం మనమే పాటుపడాలి.చాలాసార్లు థైరాయిడ్, షుగరు వ్యాధి, గుండె జబ్బులు పితరుల నుండి వస్తాయనే ఉద్దేశంతో "మా పితరులకు ఉంది, మాకు కూడా వస్తుంది'' అని అంటుంటారు. ఆ మాటలు పలుకకుండా మన నాలుకను నియంత్రించి, యేసు నామమున వాటి నుండి విడుదల పొందాలి.

**3. ఇతరులు మనలను శపించుట:-**"నీవు మొద్దువు,నీవు పాస్ కావులే"అని తల్లిదండ్రులు పిల్లలకిచ్చే శాపాలు,ఇరుగు పొరుగువాళ్లు పెట్టే శాపనార్థాలు వాటన్నింటినీ విరుగ గొట్టాలి.మనము ఎల్లవేళలా దేవునికిలోబడి అపవాదిని ఎదిరించాలి.

**4. పాత సంగతులు గుర్తుంచుకొని ముందుకు సాగకుండుట:-** మనము గతంలో అపజయం పొంది ఉంటే, ఆ నిరుత్సాహంతో ముందుకు పోకుండుట ఒక శాపం.యాకోబు దేవునితో పోరాడి, ఆశీర్వాదాలను పొంది తిరిగి తనదేశానికి వచ్చాడు.రూతు తన భర్త చనిపోయి నపుడు పుట్టింటికి వెళ్ళిపోకుండా అత్తతో కలిసి దేవుని మార్గంలోకి వచ్చింది.తర్వాత తాను ఏ పొలంలో కూలి పనికి వెళ్ళిందో, ఆ పొలం యజమానిని పెళ్ళాడి, ఆ తర్వాత యేసుప్రభువు వంశావళిలోకి వెళ్ళగలిగింది.మనకు జరిగిన చెడును, శాపాన్ని యేసుప్రభువు నామమున బంధించి మనం ముందుకు వెళ్ళాలి. మన దేవుడు చాలా గొప్ప దేవుడు. శాపాన్ని వరంగా చేస్తాడు.

**5. తల్లిదండ్రులను గౌరవించకపోవుట:-**తలిదండ్రులను గౌరవించకపోతే దీర్ఘాయువు ఉండదు.ఇది ఒక శాపం. అది నాలుగు తరాల వరకూ వస్తుంది. ఆ శాపం మనమీదవుంటే యేసుక్రీస్తు నామమున విరుగగొట్టాలి.

**6.క్షమించకపోవడం:-** ఇది కూడా ఒకశాపమే. మనము ఇతరులను క్షమించకపోతే మనలను దేవుడు క్షమించడు. అప్పుడు మనకు ఆశీర్వాదాలు రావు. మనము దేవుని ఆజ్ఞలు పాటిస్తూ దేవునికిష్టమైన జీవితం జీవిస్తున్నప్పుడు మనకు రావాల్సిన ఆశీర్వాదాలను అడగవచ్చును.

**7.మనకు పెట్టబడిన పేర్ల ద్వారా :-** పేరుల వలన కూడా మనమీదకి శాపాలు వస్తాయి. 1పేతురు2:9 ప్రకారము మనం వెలుగు సంబందులము, దేవుని సొత్తయిన ప్రజలమై యున్నాము. మనం దేవుని గుణగణాలయందు ఆసక్తి కలిగియుండాలి. అబ్రాము పైనున్న శాపము తీసివేయుటకు దేవుడు అతని పేరును అబ్రాము నుండి అబ్రాహాముగానూ, యాకోబును ఇశ్రాయేలుగానూ మార్చాడు. 2 కొరింథీ యులకు 5:17 ప్రకారము'' క్రీస్తునందున్నయెడల నూతనసృష్టి" మనము దేవుని మహిమార్థము జీవించాలి. మనకు ఏ విధమైన కష్టము వచ్చినా మౌనంగా ఉండక యేసునామమున ఆ ఇబ్బందిని పొమ్మని ఆజ్ఞాపించాలి. అప్పుడే మనం ఆశీర్వాదాలు పొందుకోగలము.

యాకోబు 3:2-6 వరకు చదివినప్పుడు మన నాలుక ఎంత శక్తివంతమైనదో మనకు తెలుపబడింది. దరిద్రంలోవున్న మన జీవితాలను సమృద్ధివైపు తిప్పుకొనే శక్తి మన నాలుకకు ఉంది. ద్వితి 28:2-14 వరకు ఇచ్చిన అన్ని ఆశీర్వాదాలు మనం పొందుకోగలము. ప్రజలు మనలను వెఱ్ఱివాళ్ళుగా చూసినా పరవాలేదు కాని ప్రతిశాపాన్ని వరంగా మార్చగల శక్తి నీ నాలుకకు ఉంది. యేసు నామమున ప్రతిశాపాన్ని బంధించి మనము విడుదల పొందవచ్చు. మనమందరమూ ఈ సారాంశము చదివి మన జీవితాల్లోవున్న శాపాలనుండి విడుదల పొందవలెనని దేవుని ప్రార్థిస్తూ ముగిస్తున్నాను. ఆమేన్.... (సమాప్తం)

సాక్ష్యము

# తులాబందు సుధాకర్

చీరాల

నా పేరు తులాబందు సుధాకర్. మా ఊరు ప్రకాశం జిల్లాలోని చీరాల. నేను వైశ్య కుటుంబము నుండి రక్షింపబడ్డాను, మేము నలుగురు అన్నదమ్ములము. మా కుటుంబములో నేను మూడవవాడను. నాకు ఒక సం॥ వయస్సు ఉన్నప్పుడు పోలియోవ్యాధి వచ్చింది. ( ఇప్పటికి ఒకవ్యక్తి సహాయం లేకుండా ఎక్కడికి వెళ్ళలేను). నా తల్లిదండ్రులు అనేక హాస్పటల్స్‌లలో నన్ను చూపించారు. బాబుకు ఇప్పుడు ఆపరేషన్ చేస్తే నరాలు సెట్‌కావు, షుమారు 17 లేక 18 సం॥ల వయస్సు వచ్చినప్పుడు ఆపరేషన్ చేస్తే అప్పుడు నరాలు సెట్ అయి మీకుమారుడు నడవడానికి అవకాశం ఉంటుంది అని డాక్టర్లు ఇచ్చిన సలహామేర, నా తల్లిదండ్రులు ఆ సమయంలో ఆ ప్రయత్నాలు ఆపినారు. 1992 సం॥లో బీబీ అనే ముస్లిం సహోదరి యేసుక్రీస్తు ప్రభువును రక్షకునిగా అంగీకరించి, సువార్తను చేపట్టి మా ప్రాంతానికిరావడం జరిగింది. ఆమె మాటలకు అనేకమంది ఆకర్షితులయి, ఆ సహోదరిని వారి వారి గృహాలకు ఆహ్వానించడం జరిగింది. అదే సమయంలో మా అమ్మగారు కూడా ఆమెను మా గృహానికి ఆహ్వానించడం జరిగింది. అలా ఆమె ప్రతిదినం మా గృహానికివస్తూ , రెండు కీర్తనలుపాడి కొంచెంసేపు వాక్యంచెప్పి,ప్రార్థన చేసేది. ఆమె ఉన్నంత సేపు అలా వాక్యాన్ని వింటూ ఉండేవాళ్ళం, ఆమె వెళ్ళిపోయిన తరువాత మా విగ్రహారాధనలో మునిగిపోయేవాళ్ళం. నేను బహు విగ్రహారాధన చేసేవాడను. కొన్ని సంధర్భాలలో మా అమ్మగారికన్నా ఎక్కువచేసిన సందర్భాలు నా జీవితములో అనేకం ఉన్నాయి. ఇలావుండగా, 1995 సం॥లో నేను ఆపరేషన్ నిమిత్తం తిరుపతిలోని బాలాజీ వికలాంగుల ఆస్పత్రికి వెళ్ళడం జరిగింది. 1995 నుండి 1997 సం॥ వరకు నా బాడీ మీద దశలు దశలుగా 14 చోట్ల ఆపరేషన్స్ జరిగినాయి.

1997 సం॥ అగస్ట్ నెలలో ఒకరోజు నా మనసంతా చాలాదిగులుగా ఉంది. నా తోటి స్నేహితులంతా చక్కగా తిరుగుచుండంగా నాకెందుకు ఈ ఖర్మ అని చాలా బాధపడ్డాను. అంతకముందు రోజే – నా స్నేహితుడు నన్ను చూడడానికి వచ్చి ఇలా అన్నాడు – అరె! ఎన్నాళ్ళురా ఇలా మంచములోనే ఉండిపోతావు, నీవు నడవడం ఈ జన్మలో నేను చూడలేనా? అని నా స్నేహితుడు పలికిన మాటలు జ్ఞాపకం వచ్చి, ఆరోజు నన్ను మరింత కృంగదీశాయి. అదే సమయంలో ముస్లిం సహోదరి పలికిన మాటలు కూడా గుర్తుకు వచ్చాయి. ఆమె ఒక సందర్భములో – యేసుప్రభువు కుంటివారిని నడిపించాడు, గ్రుడ్డివారి కన్నులు తెరిపించాడు, మూగవారిచేత మాట్లాడించాడు, చనిపోయినవారిని తిరిగిలేపాడు అని పలికింది. ఎంతగానో కృంగియున్న నాకు ఈ మాటలు గుర్తుకు వచ్చిన వెంటనే ఆ మంచము మీదనే ఇలా తీర్మానం చేశాను – " ప్రభువా, నన్ను నడిపించమని అనేకమంది దేవుళ్ళకు, దేవతలకు మ్రొక్కాను కానీ ఎవరూ నాకు సమాధానం ఇవ్వలేదు. అయితే ఈ రోజు నుండి నేను నిన్ను నమ్ముకొనుచున్నాను. నాకు నడకనివ్వు, వీరెవరిని ఇకనుండి పూజించను" అని తీర్మానం చేసుకొని ఆ రోజునే నా అలమరలో ఉన్న విగ్రహాలను తొలగించాను. అలా కొన్నినెలలు గడిచాయి. ఆ సమయములో ఆపరేషన్స్ ఆపినారు. 1998 సం॥ డిసెంబర్ 25న మాఇంట్లో మంచినీళ్ళుపోసే లక్ష్మీఅనే వైశ్యసహోదరి ఆమెవెళ్ళే సంఘములో క్రిస్మస్‌ఫంక్షన్ చేశారని–కొద్దిఫలహారం తీసుకొని మాఇంటికి వచ్చి ఇచ్చింది. ఆమె కూడా ప్రభువును నమ్ముకున్నది అనే విషయం అప్పుడే నాకు తెలిసింది. ఆమెతో ప్రభువువారి పట్ల నాకున్న ఆశను వెల్లడి చేశాను. మా మందిరానికి బ్రదర్. రామమోహనరావు గారు(సేవకుడు) వస్తాడు, ఆయనను మీ ఇంటికి తీసుకొస్తాను అని చెప్పింది. 1999 ఫిబ్రవరి నెలలో బ్రదర్. రామమోహనరావు గారు మొదటి సారిగా మాగృహానికి వచ్చి దేవుని వాక్యాన్ని అందించారు. దేవుని వాక్యాన్ని వినాలని షుమారు 2సం॥లు తపించిన నేను ఆరోజు

వాక్యాన్ని విని ఎంతగానో ఆనందించాను. బ్రదర్. రామమోహనరావుగారు మందిరానికి రమ్మని ఆహ్వానించారు. నిన్ను జాగ్రత్తగా తీసుకెళ్ళి మరలా జాగ్రత్తగా నిన్ను మీఇంటికి చేరుస్తామని తెలియపరచారు. ఆ మరుసటిరోజు బెత్సాలోము సంఘకాపరి సహో. డానియేల్ సన్ గారు కూడా మందిరానికిరమ్మని ఆహ్వానించారు. కొద్ది రోజుల తర్వాత మా గృహానికి కొద్దిమంది సహోదరీలు వచ్చి రిక్షాలో ఎక్కించుకొని నన్ను దేవుని మందిరానికి తీసుకెళ్ళారు. సుమారు రెండు సం॥లు తిరుపతిలోని హాస్పటల్-మాయిల్లు తప్ప ఏమి ఎరుగని నేను మొదటి సారిగా దేవుని మందిరానికి నడిపించబడ్డాను. అలా ఎప్పుడైతే మందిరానికి వెళ్ళటానికి బయటకు వచ్చానో మా వీధిలోని కొంతమంది-వీడు ఆ మాల,మాదిగల దేవుడిని నమ్ముకున్నాడంట, మన దేవుళ్ళను విడిచిపెట్టాడంట అని సణగడం ప్రారంభించి నన్ను వింతగా చూడటం జరిగింది. ఆ దృశ్యాన్ని గమనించిన నేను సిగ్గుతో తలవంచుకొని వెళ్ళాను.రెండవవారం కూడా అదే పరిస్థితి.

అయితే సహోదరుడు వాక్యం అందిస్తూ- మనుష్యుల ఎదుట నన్ను ఎవడు ఒప్పుకుంటాడో, పరలోక మందున్న తండ్రియెదుట నేను వానిని ఒప్పుకొందును అని ప్రభువు సెలవిస్తున్నారు.ఈ మాట పలికినప్పుడు దేవుడే నాతో మాట్లాడినట్లనిపించింది. ఆ సమయములో నేను ఇలా ఆలోచించి తీర్మానం చేసుకున్నాను- నన్ను పరలోకం చేర్చేది ప్రభువేకదా! నేను ఈ మనుష్యులకు ఎందుకు భయపడాలి. వారు కూడా నాలాగే చనిపోతారు కదా! నన్ను పరలోకం చేర్చేది వీళ్ళుకాదుకదా! ఇక ఏమాత్రం భయపడి,సిగ్గు పడకూడదు అనుకొని నిర్భయముగా మందిరానికి వెళ్ళటం కొనసాగించాను. అలా కొన్ని నెలలు గడచిపోయాయి.

1999 సం॥ మేనెల 5వతారీఖున ఉదయం సంఘకాపరి బ్రా॥జోన్స్‌బాబుగారు మాయింటికి వచ్చి కొన్ని విషయాలు వాక్యానుసారంగా మాట్లాడుచూ, అయ్యా! నీవు ప్రభువు దగ్గర పాపములు ఒప్పుకున్నావా?అని అడిగారు. నాకేమి అర్ధంకాలేదు. చర్చికి వెళ్తున్నాను. బైబిల్ చదువు తున్నాను,కానుకలు ఇస్తున్నాను,ఇవన్నీ చేస్తే పరలోకమే గదా! పాపములు ఒప్పుకోవడమేమిటి? అని ఆలోచిస్తూ-అడుగగా బ్రా॥జోన్స్‌గారు ఇలా అన్నారు- ఇవన్నీ చేస్తున్నావు మంచిదే కానీ ఇవన్నీ నిన్ను పరలోకరాజ్యానికి ఏ మాత్రం తీసుకెళ్ళవు. యేసుక్రీస్తు నీ పాపముల కొరకై ఈ లోకమునకు వచ్చి, నీ పాప శిక్షను భరించి, రక్తమును కార్చి, మరణించి, తిరిగి లేచినాడని, నీ హృదయమందు విశ్వసించినయెడల నీవు రక్షింపబడుదువు అని లేఖనభాగాలు స్పష్టముగా చూపించారు.

రేపు నా పాపాలు తీరిగ్గా ఒప్పుకుంటాను అన్నయ్య అన్నాను- ఇదే మిక్కిలి అనుకూల సమయం, ఇదే రక్షణ దినం.ఈ సమయములో నేను నీ దగ్గరవున్నాను నేను ఇక్కడ నుండి క్షేమముగా మాఇంటికి వెళ్ళగలనో లేదో అలాంటి భయంకర పరిస్థితుల్లో వున్నాము. కనుక, నీవు హృదయ పూర్తిగా ఒప్పుకుంటానంటే, ఎలా ఒప్పుకోవాలో, నేను తీర్మానం చేయిస్తాను అని అన్నారు. వెనువెంటనే మారు మాట్లాడ కుండా, నా హృదయపూర్తిగా నా పాపములన్నిటిని ప్రభువు దగ్గర ఒప్పుకొని, రక్షణ తీర్మానం చేసుకొన్నాను.ఆ రోజున నా హృదయం సంతోషముతో పొంగి పొర్లింది. తదుపరి జూన్ నెల 26వ తారీఖున నేను బాప్తీస్మము తీసుకున్నాను.

చిన్నప్పటి నుండి మా అమ్మగారి చెంతనే వుంటూ, విపరీతమైన భక్తితో పెరిగిన నాకు,ఒక సమస్య నన్ను వేదిస్తూ, భయపెడుతూ వుండేది.అదేమిటంటే-నేను చనిపోతే ఎక్కడకు వెళతాను అనేది.మా అమ్మను అడిగితే ఇలా అంది-నీవు పుణ్యం చేస్తే,పరలోకానికి (స్వర్గానికి), పాపము చేస్తే నరకానికి వెళతావు అని అంది. హిందూ శాస్త్రం ప్రకారం,పురాణ గ్రంధాలు చదవడం, యజ్ఞ యాగాదులు చేయడం, దానధర్మాలు చేయడం వల్ల పాపం పరిహారమవుతుంది అని సెలవిస్తున్నాయి.ఇవన్నీ గ్రహించిన నేను పురాణాలు చదవడం,మాఘస్నానాలు,కార్తీక స్నానాలు అని,విపరీతమైన ధోరణిలో భక్తిని అవలంభించాను.కానీ నేను మోక్షానికి వెళతాననే నిరీక్షణ ఏ మాత్రం కలుగలేదు.ఆ భయం నన్ను వెంటాడుతూనే వుంది.ఏ రోజైతే నేను యేసుక్రీస్తునొద్ద పాపములు ఒప్పుకొని,ఆయనను నా సొంత

రక్షకునిగా అంగీకరించానో,ఆనాటి నుండి నాలో మరణభయం సంపూర్ణముగా తొలగిపోయింది.దేవునికి స్తోత్రము! గొప్ప శుభప్రదమైన నిరీక్షణలోనికి వచ్చాను. ఈ క్షణంలో నేను కన్నుమూస్తే (మరణిస్తే), మరుక్షణములో ప్రభువు సన్నిధిలో కన్నులు తెరుస్తాననే నిరీక్షణ నాలో గొప్ప ఆనందాన్ని నింపుతుంది.

నేను బాప్తీస్మము తీసుకున్నాక,దేవుని ఆత్మ ద్వారా నేను గ్రహించిన సత్యం ఒక్కటే.అదేమిటంటే-ఎఫెసీ పత్రిక 3:20-21లో "మనలో కార్యసాధకమైన తన శక్తి చొప్పున మనము అడుగువాటన్నిటికంటెను, ఊహించువాటన్నిటి కంటెను అత్యధికముగా చేయశక్తిగల దేవునికి,క్రీస్తు యేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమ కలుగును గాక, ఆమేన్" అని వుంది.

వాస్తవికముగా నేను ప్రభువు దగ్గరకు వచ్చింది, శారీరక స్వస్థత కోసం.కానీ, ఆయన మహాకృపనుబట్టి, నేను అడిగినదానికన్నా, ఊహించినదానకన్నా శ్రేష్ఠమైనది "ఆత్మీయ స్వస్థత" ఇచ్చారు.దేవునికి స్తోత్రము.అందులోనే నేను బహుగా సంతోషించాను, సంతోషిస్తున్నాను.నేను చీరాలలోని గూడ్స్‌షెడ్‌రోడ్‌లో ఉన్న క్రిస్టియన్ బ్రదరన్ అసెంబ్లీ అను మా సంఘమునకు వెళ్తూ, ప్రభువును ఆరాధిస్తున్నాను.కొద్ది నెలలు గడిచాక, ఆత్మలపట్ల భారముకల్గి, ప్రభువు సన్నిధిలో ప్రార్ధిస్తూ వచ్చాను -ప్రభువా!పలు ప్రాంతాలకు వెళ్ళి సువార్తను అందించలేను గదా! సువార్తను అందిచాలన్న ఆశ నా హృదయాన్ని మండిస్తుంది, నాకు సహాయం చేయండి, అని ప్రార్ధిస్తుండగా, కరపత్రికల ద్వారా సువార్తను అందజేయుము అన్న ప్రభువారి ప్రేరేపణను గ్రహించి, 2003సం॥లో కరపత్రిక పరిచర్యను ప్రారంభించాను.ప్రభువువారి కృపను బట్టి ఇప్పటివరకు 23 రకముల సువార్త పత్రికలు వ్రాసి, ప్రభువువారు మాకు ఇచ్చిన దానిలో నుండి డబ్బు తీసి, ప్రింటింగ్ చేయించి, ఆంధ్రప్రదేశ్‌లో అనేక గ్రామాలకు పంపగల్గుచున్నాము.ప్రస్తుతం ఈ పత్రికలన్నీ పలు భాషలలో కూడా తర్జుమా జరుగుచున్నాయి.ఒక మనిషి సహకారముతో బయటవెళ్తాను అని ముందే చెప్పినట్లు, ప్రస్తుతం 32సం॥ వయస్సుకల్గిన నేను మా స్నేహితుడు దేవిడ్‌గారి సహాయంతో వ్యాపారం చేసుకుంటూ, మరొక ప్రక్క ప్రభువు వారి పరిచర్యలో కొనసాగుచున్నాను.మా కుటుంబములో మా పెద్దన్నయ్య గారు ప్రభువును నమ్ముకొని, ప్రభువును నమ్మిన అమ్మాయినే పరిశుద్ధ వివాహమాడినారు.ఈ వివాహము దైవజనులు ఆచార్య R.R.K.మూర్తిగారి ద్వారా జరగడం దేవుని కృప.ఇంకా మా కుటుంబములో మా అమ్మగారు, నాన్నగారు, రెండో అన్నయ్య, తమ్ముడు-వీరు రక్షింపబడవలసి వుంది.మా ఆత్మీయ ఎదుగుదల కోసం, మా పరిచర్య కొరకు, స్థానిక సంఘము కొరకు ప్రార్ధించ గలరు.

ఈ సాక్ష్యమును ముద్రించిన హన్నాకృప యాజమాన్యానికి నా ప్రత్యేక వందనములు.ప్రభువు మిమ్మును దీవించును గాక! ఆమేన్.



## మీ జీవితానికో అద్భుతం అవసరమా?

అలాగైతే గుంటూరు, కన్నవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318, GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318, గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your VIDEO & AUDIO NEEDS VISIT JAKIE DIGITALS, VIJAYAWADA-520010**


## సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**

## ఫీబా రేడియో కార్యక్రమాలు వినండి

1. **S.W.31 MB** లో ప్రతిరోజు ఉదయం 7-00 గంటల నుండి 7-30 వరకు
2. **M.W.406.5 MB** లో ఆదివారం ఉదయం 7-35 నుండి 7-55 వరకు
3. **All India Radio, Hyuderabad** లో బ్రతుకుబాట



సీరియల్



# సువార్తలలోని యేసు కథ

మానవుల వివాహ వ్యవస్థ గురించి శిష్యులతో:

మానవులలో ముఖ్యంగా యూదులలో వివాహ వ్యవస్థను గురించి పరిసయ్యులతో జరిగిన సంభాషణలో - వివాహము గురించి మోషే యొక్క అభిప్రాయములను గురించి కాని- నాటి సాంఘిక ఆచారాలు, ఆ వేదాంత పాఠశాలల అభిప్రాయములను ఆయన పరిగణలోనికి తీసికొనలేదు.

ఎందుకంటే నాటి సమాజంలో స్త్రీ ఏ విధంగా జీవిస్తుందో ఆయనకు అవగాహన ఉన్నది. వ్యభిచారము వలన పట్టబడిన స్త్రీని యేసు ఎదుట నిలబెట్టినప్పుడు ఆ పాపంలో పాలివాడైన పురుషులు వారు శిక్షను తీసికొని రాలేదు.

హవ్వ పండు తినక ముందు పురుషులతో సమానముగా అన్ని విషయములలో ఉండినది. కాని దేవుడు -నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును. అతడు నిన్ను ఏలును అని చెప్పిననాటనుండి ఆమె ఆలోచనలలోనే తాను పురుషులతో సమానము కాదని అనే భావించుకొని ఆ విధంగా ప్రవర్తించేది. అయితే -

సిలువలో యేసు సర్వమానవ పాపపరిహారార్థము తన రక్తము చిందించి శాప విమోచనము కలిగించాడు. ఆయన మరణించి తిరిగి లేచిన తర్వాత మొట్టమొదటగా స్త్రీకి తన దర్శన భాగ్యము కలిగించి - తన పునరుత్థానమును గూర్చిన సువార్తను ప్రకటించే బాధ్యతను స్త్రీకి అప్పగించాడు.

మత్తయి వ్రాసిన సువార్త ప్రకారం పునరుత్థానుడైన యేసు ఏ పురుషునికి కనబడకముందు - యేసును కానక పరుగెత్తుచున్న స్త్రీలను ఎదుర్కొని - వారికి శుభములు చెప్పి ఇతరులతో తనను గురించి చెప్పే భాధ్యత ఆ స్త్రీలకు మొదటగా అప్పగించాడు.

ఆయన ఆరోహణమయిన తర్వాత పదిరోజులకు కూడా గదిలో ప్రార్ధన చేయుచున్న పురుషులతో పాటు స్త్రీలకు కూడా పరిశుద్ధాత్మ వరము సమానముగా ఇవ్వబడింది.

కుటుంబ వ్యవస్థకు ఉన్న విలువ ఆదియందు దేవుని సంకల్పములో ఏ మార్పు లేదని చెప్పాడు. వివాహము అంటే ఒక స్త్రీకి ఒక పురుషుని, ఒక పురుషునికి ఒక స్త్రీని మాత్రమే దేవుడు చేశాడు. శరీరము, మనస్సు, ఆత్మ ఈ మూడు ఒకటేనని-వివాహము తర్వాత వారిద్దరూ ఈ మూడింటిలోను కలసి ఒకటి అవుతారని -ఏకము, దేవుడు జతచేసిన వారిని మనుష్యుడు విడదీయలేడు. తరువాత తన శిష్యులతో దేవుని వలననే వివాహితులు నడిపించబడినపుడు వారిని విడదీయటం ఎవరి వలన కాదు.

అప్పటి సాంఘిక పరిస్థితుల సమీక్ష వలన ఆయన బహుగా అలసిపోయాడు. ఇంతలో ఆయన విశ్రాంతి తీసుకుంటున్న ఇంటి ప్రాంగణంలో అలజడి వినిపించింది. తమ చిన్నబిడ్డలను ప్రభువు ముట్టవలెనని కొందరు ఇంటిలోనికి వస్తుంటే శిష్యులు వారిని ఆటంక పరచుచున్నారు.

ప్రభువు అలసిపోయి ఉన్నారు. తరువాత రండి అని నెట్టివేస్తున్నారు. ప్రభువు ప్రక్కనే కూర్చున్న యోహాను వైపు చూచాడు. యోహాను తన పీటము మీద నుండి లేచి ద్వారము వద్ద నున్న పేతురును, యాకోబును పిలిచాడు. వారిద్దరు లోపలికి రాగానే వారితో పాటుగా బిడ్డలను తీసికొనివచ్చిన తల్లిదండ్రులు కూడా లోనికి వచ్చారు.

ప్రభువు లేచి పిల్లలలో ఒకరిని ఎత్తుకొని ముద్దు పెట్టుకొంటుంటే మిగిలిన పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలతో ముందుకు వస్తున్నారు. శిష్యులు వారిని ఆపుతున్నారు.

ప్రభువు తన శిష్యులను అందరిని చూస్తూ మరలై పిల్లలను చూస్తుంటే ఆయన లోని అలసట అంతా పోయినట్లుగా ఉన్నది. ఈ బిడ్డలు విడదీయబడని కుటుంబాల

(...మిగతా 29 వ పేజీలో)

# రక్షాశ్రువులతో ప్రార్థించండి !

శ్రీమతి ఉమ,పడమటిలంక,విజయవాడ

## ఆగష్టునెల పత్రికలోని వార్తలకు ప్రతిస్పందన

ఎడిటర్ గారికి,

మీరు ముఖ్యమంత్రిగారి కుటుంబ వృత్తాంతములు వారి సోదరి బోధలు తమరి పత్రికలో ప్రకటించుచున్నారు. ముందువారిని తమవారికి బోధలు చేయమనండి.

మీరు అన్యులు తమదేవుండ్లకు ముఖ్యమంత్రిగారి నెత్తి మీద వస్త్రాలు మోయించినట్లు అన్యులమీద నిందలు వేశారు. కానీ వారెప్పుడూ మన క్రైస్తవ ముఖ్యమంత్రిని అలా చేయమని నిర్బందించలేదే? అన్యులను నిందించడం మీకు తగనిపని. దేవుని వాక్యమైన బైబిల్లో ఈ రీతిగా ఆజ్ఞాపించబడింది.

“ఏలయనగా వేరొక దేవునికి నమస్కారము చేయవద్దు, ఆయన నామము రోషముగల యెహోవా, ఆయన రోషముగల దేవుడు”నిర్గమ34:14.

బైబిల్లోని దైవాజ్ఞమీరి ప్రభునికి రోషము పుట్టించెదమా? ఆయనకంటే మనము బలవంతులమా? 1కొరింథి10:22.

ఆలాగున అన్యదేవతారాధన చేయుమని అన్యమత నాయకులెవరైనా ముఖ్యమంత్రిగారిని ఎప్పుడైనా ఆదేశించారా? లేదే! ముఖ్యమంత్రిగారే స్వయంగా ఆ రీతిగా స్వచ్ఛందంగా సర్వదేవతా పూజలు చేయుచున్నారు గదా! అలాచేయుటకు ఆయనకున్న స్వాతంత్ర్యాన్ని ఎవ్వరునూ కాదనలేదు- కానీ క్రైస్తవునిగా ముద్రవేయబడిన ముఖ్యమంత్రి ఇటువంటి నైవేద్యములనర్పించే బాధ్యతలను తన తరపున యితరులకు లేక దేవాదాయశాఖ మంత్రి వర్యుల కప్పగించినచో ఆక్షేపించేవారెవరు? మొన్నటికిమొన్న వర్షాల కోసం మన ముఖ్యమంత్రిగారు వరుణయాగాలు చేయాలని ఆదేశించి ఒక అన్యగుడిలో సైతం పూజలు జరిగించినట్లు వార్తలొచ్చాయి. అయినా వర్షాలు కురవలేదు. కరువు కాటకాలు అధికమై, అధిక ధరలతో ప్రజలు అల్లల్లాడి పోతున్నారు.

ఒక మహమ్మదీయుడు ముఖ్యమంత్రిగా ఉన్నట్లైతే ఈలాగు బహుదేవతారాధనలు జరిగించునా అనే సందేహం, ఎన్నికలలో ఆయన జయము నిమిత్తం ఎంతగానో కన్నీరు విడిచి ప్రార్థించిన క్రైస్తవులకు ముఖ్యంగా **అన్యులలో నుండి రక్షింపబడి క్రైస్తవులైన మా వంటి** వారికి కలుగుచున్నది.

దేవతలనబడిన వారనేకులున్ననూ దేవుడొక్కడే అని క్రైస్తవులనమ్మిక. 1కొరింథి8:5,6.

ఆ దేవుడు తనను తన ప్రజలు సంధించి పాపము ఒప్పుకొని ప్రార్థించినచో దేశాన్ని స్వస్థపరుస్తానని వాగ్దానం చేయలేదా? సర్వశక్తిగలిగిన ఆ దేవుడు వర్షమును కూడా దయచేయలేడా? దేవుని వాక్యం ఈ విషయంలో ఏం చెబుతోందో చూడండి. 2దిన7:14. మరియు 2దిన 6:26,27.

ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి వేలాదిమంది క్రైస్తవులను, పాస్టర్లను భవిషత్తులో వారికి సహాయమంద చేస్తామనే మిషతో సమకూర్చి, ఒకపూటకూడు ఏర్పాటుచేసి పెద్ద పెద్ద ప్రబోధాలు చేసి అందరి అడ్రసులు సేకరించి, పార్టీకి ఓటువేయమని ప్రత్యక్షంగాను, పరోక్షంగాను అర్థించి తిరిగి మొఖంచాటేసిన అనిల్‌గారు- ఇప్పుడు ప్రజలు రైతులు వర్షాలు లేక అధిక ధరలతో హాహాకారాలు చేస్తుండగా పరిస్థితుల మార్పుకొరకు ప్రజల సంక్షేమం కొరకు, వర్షాల కొరకు ముందులా ఊరూరాతిరిగి క్రైస్తవ సంఘకాపరులను, క్రైస్తవులను ప్రోగుచేసి ఎందుకు ఉపవాస ప్రార్థనలు చేయించకూడదు?

కేవలంనోట్లు, ఓట్లు జయం తర్వాత కోట్లు ఆస్థిపాస్థుల పెంపుదలకేనా యిటువంటి మహాబోధకుల ఆర్భాటం? ఏలియా మనవంటి స్వభావం కలిగిన మనుష్యుడైనప్పటికినీ ఆసక్తితో కూడిన అతని ప్రార్థనలు వర్షాన్ని కురిపించలేదా? యాకోబు5:17.

ఆనాటి ఏలియా ప్రవక్తపాత్రను నేడు అనిల్‌గారు ఎందుకు పోషించకూడదు? ఎంతో ప్రార్థనాపరురాలైన తమ అత్తజయమ్మగారి నుండి ఆత్మీయవారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నారని చెప్పబడే ముఖ్యమంత్రి సతీమణిగారు నుదుటపెద్దబొట్టు పెట్టుకొని ఎన్నికల ప్రచారం నుండి

వచ్చిన ముఖ్యమంత్రికి దిష్టితీసే దృశ్యం టీ.వీ.లో చూసి నిజక్రైస్తవ విశ్వాసులు దిగ్భ్రాంతికి లోనయ్యారు.

లక్షలాదిమందికి బోధలు చేసే అనిల్‌గారు తన అత్తమామలకు బోధించి లోతైన క్రైస్తవ జీవితంలోనికి వారిని నడిపించలేరా? దేవుని పాలనకాదు యిది దయ్యం పాలన – అంతా అవినీతిమయం అని తెగనాడ్తున్న వారి నోళ్ళుమూయించే ప్రయత్నాలు ప్రార్థనాపూర్వకంగా ఎందుకు ప్రారంభించకూడదు?

గుంటూరులో సైతం అనిల్ వరల్డ్ ఇవాంజిలిజమ్ వారు వేలాదిమంది పాస్టర్ల అడ్రస్‌లు సేకరించారు. వారు ఎవరెవరికి నెలనెలా సహాయము చేయుచున్నారో దేవాది దేవుడు, పరిశుద్ధుడు అగ్నిజ్వాల సమాన సప్తనేత్రుడైన నిజదేవుడైన యేసయ్యకే ఎరుక!

యెహోవా దేవుడైతే యెహోవాను వెంబడించాలి. బయలు దేవుడైతే బయలును వెంబడించాలి అని సవాలు చేసిన ఏలియావలె ఎందుకు తమ సొంత వారిని బహిరంగముగా హెచ్చరించకూడదు. 1రాజులు 18:21.

అనిల్‌గారు కూడా ఏలియా వంటి ఆత్మకలిగి తమ సొంత ప్రయోజనాలు దెబ్బతిన్నప్పటికినీ వారిని హెచ్చరించాలి. అన్యులను సంతోషపెట్టడానికి వారిని అనుసరించినా నిఖార్సైన హైందవులు అంగీకరించరు. ఎందుకీ వృథాప్రయాస! రోషముగల నిజదేవునికి విరోధంగా వ్యవహరించి ఎవరు శాశ్వితంగా నెగ్గుకు రాగలరు? ఇదంతా తమను శాపగ్రస్థులుగా చేయడానికి సాతాను పన్నుతున్న కుట్ర అని గ్రహించాలి. మహాజ్ఞానియైన సొలొమోను హృదయంలో విగ్రహపూజ లేనప్పటికి తన భార్యల నిమిత్తం విగ్రహారాధన పాపంలో పడిపోయి రెండుమార్లు దేవుడు ప్రత్యక్షమై హెచ్చరించినా వినక పతనమై ఇశ్రాయేలీయుల రాజ్యభ్రష్టతకు కారకుడు కాలేదా? 1రాజులు 11:9–11, నెహెమ్యా 13:26.

వారి కుటుంబముల సాక్ష్యములు ప్రచురించు మీరు వారి కొరకు ప్రార్థించండి. కీర్తన119:136, 1యోహాను 5:16–21.

---

**27 వ పేజి తరువాయి భాగం**

గుర్తు అన్నాడు చిన్న యోసే జబద్దయితో. ప్రభువు ఔనన్నట్లు చూచాడు. మరలా యాకోబు వైపు చూస్తూ – చిన్న పిల్లల్ని నా యొద్ద రానీయండి. వారిని ఆటంక పరచకండి. దేవుని రాజ్యం వీళ్ళవంటి వారిదే. ఇది నిజం. దేవుని రాజ్యాన్ని చిన్న పిల్లల్లా అంగీకరించనివాడు అందులోనికి ప్రవేశించ లేడు అని మిగిలిన పిల్లల తలలమీద తన చేతులుంచి ఇంటిలో నుండి బయటకు వచ్చేశాడు.

ఇప్పటిదాక కుటుంబవ్యవస్థ – విడాకుల విషయాలతో మనసు వికలమయిన మనకు చిన్నపిల్లల రాకతో ఏదో భారము తీరిన హృదయాలు అనిపిస్తున్నాయి కదూ అన్నాడు నతనయేలు ఫిలిప్పుతో.

(సశేషం)


**గొప్ప ఆహ్వానము**

**ప్రతినెల రెండవ శుక్రవారము రాత్రి 10 గంటల నుండి ఉదయం 4 గంటల వరకు**

సంపూర్ణ రాత్రి ప్రార్థన జరుగును.

**స్థలము :** యు.సి.యల్.ఐ. చర్చి, బాప్టిస్ట్ ప్రెయర్ హాల్ దగ్గర, ప్రార్థన కొండ (ఒంగోలు కొండ), కొండమిట్ట, ఒంగోలు – 523 001

**మీ వ్యక్తిగత, కుటుంబ అవసరతల కొరకు, అన్ని సమస్యల కొరకు ప్రార్థనలు చేయబడును. రండి కలిసి ప్రభుని ఆరాధించెదము.**

# అన్యమత ప్రచార నెపంతో మహిళ అరెస్ట్

జూలై – 19, తిరుపతి : తితిదే విద్యా సంస్థకు చెందిన వసతి గృహంలో అన్యమత ప్రచారం చేస్తున్నదన్న నెపంతో హేమవతి అనే మహిళను పోలీసులు ఆదివారం అరెస్ట్ చేసారు.

వివరాలలోనికి వెళితె పాండిచ్చేరిలోని యానాంకు చెందిన హేమావతి (38) అనే మహిళ వారం రోజులుగా ఎస్వీ ఆయుర్వేదిక్ కళాశాల వసతి గృహంలో క్రైస్తవ ప్రచారం చేస్తున్నట్లు కళాశాల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలిపిరి పోలీసులు హాస్టల్ వద్దకు చేరుకుని మతప్రచారం అభియోగం మోపబడిన ఆమెను అరెస్ట్ చేసి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అన్యమతప్రచారం చేస్తున్న హేమవతిపై జీవో 747 ప్రకారం కేసు నమోదు చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, భాజపా నగర అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

# పార్కింగ్ స్థలంలో సిలువ గుర్తు అన్యమత ప్రచారమంటూ వ్యక్తి నిర్భందం

జూలై 19 వేములవాడ : కరీంనగర్ జిల్లా వేములవాడలో ఆదివారం అన్యమత ప్రచారం జరిగిందంటూ దేవదాసు అనే వ్యక్తిని భాజాపా కార్యకర్తలు నిలువరించారు.

వివరాలలోనికి వెళితె సిరికొండ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బొల్గం దేవదాసు రాజన్న ప్రాంగణంలోని పార్కింగ్ స్థలంలో సిలువను చిత్రించాడని భాజపా జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో కార్యకర్తలు దేవదాసుగారిని నిర్భందించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# క్రైస్తవుల యెడల వివక్షచూపుతున్న ప్రచారసాధనాలు

ఆగష్టు 17, ఒంగోలు: ఒంగోలు, క్లౌపేట, కృపాదానంవీధిలోని ప్రభువు సంఘములో జరిగిన హన్నాకృప దశాబ్ది ఉత్సవాలలో దేశంలోని ప్రచార సాధనాలలోని కొన్ని సాధనాలు పని కట్టుకొని క్రైస్తవుల యెడల వివక్షచూపుతున్నాయని పలువురు వక్తలు తెలియజేశారు.

ముఖ్యంగా క్రైస్తవులపై జరిగే దాడుల విషయంలో ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నిమ్మకునీరెత్తినట్లు ప్రవర్తించడం బహుశోచనీయమని అభిప్రాయపడ్డారు. దేశంలో అనేకప్రాంతాలలో ఇప్పటికీ క్రైస్తవులపై విచక్షణారహితంగా దాడులు జరుగుతుంటే వాటిని వెలుగులోనికి తీసుకురావలసిన బాధ్యతగల నాల్గవకోణమైన మీడియా మతఛాందసవాదుల అడుగులకు మడుగులొత్తటం వారి వివక్షకు తార్కాణమన్నారు.

రాబోవు దినాల్లో క్రైస్తవులు తిరుపతిలో రోడ్లపై నడుస్తున్నా దానిని మతమార్పిడిగా మతఛాందసవాదులు కేసులు పెడితే దానిని మీడియా – అదిగో పులి అంటే ఇదిగో తోక అన్న సామెతగా – అవుననినూ ఆశ్చర్యపోనవసరంలేదని వక్తలు అభిప్రాయపడ్డారు.

ఇకనైననూ ప్రచారమాంద్యమాలు న్యాయానికి అండగా నిలిచి అన్ని వర్గాలవారి ఆదరణ చూరగొనవలసిన అవసరం ఉంది.

# North East West South వార్తలు

## కర్ణాటక లో పాస్టర్ దారుణహత్య

ఆగష్టు 1, కర్ణాటక : కర్ణాటక రాష్ట్రం మరోసారి క్రైస్తవుల రుధిరధారలతో తన చరిత్రను తిరగరాసుకుంది. దక్షిణ కర్ణాటకలోని కడబ గ్రామానికి చెందిన పాస్టర్ జేమ్స్ ముగెలల్ దారుణహత్య గావించబడ్డాడు.

వివరాలలోనికి వెళితె పుత్తూరు సమీపంలోని కడబ గ్రామానికి చెందిన పాస్టర్ జేమ్స్ ముగెలల్ ( 39 ) జూలై 29 బుధవారం రాత్రి బైక్‌మీద వెళ్ళి తిరిగిరాలేదు.

అయితే మంగుళూరు శివార్లలోని వేల్‌తంగడి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చార్మాడి గ్రామ సమీపంలోని కొల్తాడి గ్రామంవద్ద గురువారం ఉదయం ఆయన మృతదేహం పడివుండటాన్ని పోలీసులు గుర్తించారు. బైక్ ధర్మస్థలంవద్ద లభించింది. జోసెఫ్ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. శుక్రవారం సాయంత్రం ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు.

## అత్యుత్తమ సేవలకు 'పురుషోత్తమునికి' అవార్డు

జూలై 11,హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ వైద్యఆరోగ్యశాఖవారు రాష్ట్రంలో కుటుంబనియంత్రణ కార్యక్రమ సమీక్షా , బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమమును స్థానిక రవీంద్రభారతిలో జరిపించారు. ఇందులో రాష్ట్రంలోని ఉత్తమ సేవలు అందించిన హాస్పటల్స్‌కు మెమొంటోలను అందజేశారు. రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన హాస్పిటల్‌గా అనంతపురం జిల్లాలోని క్రైస్తవ మిషనరీ హాస్పిటల్ అయిన రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ వారికి వైద్య ఆరోగ్యశాఖామాత్యులు దానం నాగేంద్రగారు మెమొంటోను అందజేశారు.

హన్నాకృప పాట్రన్‌గారైన డా॥ వై.యస్.పురుషోత్తమరెడ్డిగారు శ్రీ రాజారెడ్డి మెమోరియల్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా రాష్ట్రస్థాయి అవార్డును వైద్య ఆరోగ్యశాఖామాత్యులు దానం నాగేంద్రగారి చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్రంలో కడపజిల్లాలోని పులివెందుల హాస్పిటల్‌ను ఉత్తమ హాస్పిటల్‌గా కుటుంబనియంత్రణ కార్యక్రమంలోను,అత్యధిక ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించిన వైద్యులుగా డా॥ వై.యస్.పురుషోత్తమరెడ్డిగారిని అభినందించారు. (వార్తను అందించినవారు శ్రీ రాజారెడ్డి మెమోరియల్ హాస్పిటల్ మేనేజరు శ్రీ సామ్యేల్‌జాన్ గారు)

## కర్ణాటక లో మతమార్పిడి నిరోధక చట్టం

కర్ణాటకలో క్రైస్తవులు, అన్యులను చాలామందిని తమ మతంలోకి మార్చుతున్నారని, దీనివల్ల హిందువుల సంఖ్య తగ్గిపోతుందని హిందూ మతనాయకులు ముఖ్యమంత్రి బి.యస్.యాడ్యూరప్పను కలుసుకుని చెప్పారు. కర్ణాటకలో మతమార్పిడి నిరోధక చట్టాన్ని తీసుకురావాలని వారుకోరారు.

ఆరెస్సెస్ జాతీయ కార్యవర్గ సభ్యుడు యం. కృష్ణమూర్తి , ఎమ్మెల్సీ ఎస్. ఆర్. లీల, మరికొందరు ముఖ్యమంత్రిని కలిసి ఒక మెమోరాండం సమర్పించారు.